జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :25 పేజీలు 8 వెల : 5 బుధవారం 15 అక్టోబర్ 2025






## ఏపి హైకోర్టుకు ముగ్గురు

న్యాయమూర్తుల బదిలీ



## తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు

అడిగిన సమాచారం ఇవ్వాల్సిందే

ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం

# ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్

**ఇప్పుడు విశాఖకు గూగుల్ డేటా సెంటర్**

**సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి**

**ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు**



న్యూఢిల్లీ:ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖలో అడుగుపెడుతోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని అభివృద్ధి చేశామని.. ప్రస్తుతం విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై దిల్లీలో ఆ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం సందర్భంగా 'భారత్ ఏఐ శక్తి' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చాం. ప్రస్తుతం విశాఖకు గూగుల్‌ను తీసుకొస్తున్నాం. సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. డిజిటల్ కనెక్టివిటీ, డేటా సెంటర్, ఏఐ, రియల్‌టైమ్ డేటా కలెక్షన్లు ముఖ్యమైనవి. సాంకేతికను అందిపుచ్చుకోవడంలో ఏపీ ముందుంటుంది. 2047 నాటికి వికసిత్ భారత్ మనందరి లక్ష్యం. హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ నినాదం తీసుకొచ్చాం. ఐదేళ్లలో గూగుల్ 15 బిలియన్ డాలర్లు ఖర్చు పెడతామనడం సంతోషదాయకం.

విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారు. ప్రధానితో పాటు కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు తెలిపారు. గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో లోకేశ్ ప్రధాన పాత్ర పోషించారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణం, ఐటీ రంగాన్ని ప్రోత్సహించా. ఐటీతో చాలా కాలంగా అనుసంధానమై ఉన్నా. రియల్‌టైమ్ డేటా, హిస్టారికల్ డేటా సాయంతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం కలుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భారత్ ప్రత్యేకం. వన్ ఫ్యామిలీ–వన్ ఎంటర్‌ప్రెన్యూర్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం. ప్రతి కుటుంబానికి ఏఐని దగ్గరచేసేలా ప్రయత్నిస్తాం అని చంద్రబాబు అన్నారు. ముఖ్యంగా ప్రధాని మోదీ మద్దతుతో ఇది సాధ్యం అయ్యిందన్నారు. తాను చూసిన ప్రధాన మంత్రులలో మోదీ ప్రత్యేకమన్నారు. విజినరీ, ఆలోచన తీరు, నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనను ఎవరూ అందుకోలేరని కొనియాడారు. ప్రధాని సారథ్యంలో 2047 కంటే ముందుగానే భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ , కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ సహకారం అందించారన్నారు. విశాఖపట్నానికి గూగుల్ రావడంతో విప్లవాత్మక మార్పులు వస్తాయని తెలిపారు. గూగుల్ డాటా సెంటర్‌కు అన్ని విధాల ఏపీ ప్రభుత్వం సహకరిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐటీ రంగంలో అనేక మార్పులు వస్తాయని... పలు కంపెనీలు గూగుల్ బాటలో పయనించే అవకాశం ఉందన్నారు. నైతిక విలువలతో కూడిన ఏఐ టెక్నాలజీ అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కొత్త ఆవిష్కరణలు అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందంజలో ఉందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ..

ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందుందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను 2047నాటికి సగర్వంగా నిలబెట్టాలన్న కల సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతికత ప్రపంచాన్నే మార్చేస్తోందని మరో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు. నైపుణ్యం ఉన్న యువతకు మరిన్ని అవకాశాలు రాబోతున్నాయన్నారు.



## విశాఖలో గూగుల్ సెంటర్

**వికసిత భారత్ లక్ష్యాలకు తార్కాణం**

**సుందర్ పిచాయ్‌కు మోడీ అభినందనలు**

న్యూఢిల్లీ: విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ సెంటర్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య జరిగిన చారిత్రక ఒప్పందంపై మోదీతో ఆ సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ పిచాయ్ చేసిన పోస్ట్‌కు ప్రధాని బదులిచ్చారు. గిగా సెంటర్ ఏర్పాటు వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది. ఈ ఏఐ హబ్ బలమైన శక్తిగా పనిచేస్తుంది. దీనిద్వారా ప్రజలందరికీ కృత్రిమ మేధ అందుబాటులోకి రానుంది. మన డిజిటల్ ఎకానమీకి మరింత ఊపునిస్తుంది. గ్లోబల్ టెక్నాలజీ లీడర్‌గా భారత స్థానం మరింత సుస్థిరమవుతుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తంచేశారు.

దీనికి ముందు పిచాయ్ స్పందిస్తూ.. విశాఖపట్నంలో గూగుల్ తొలి ఏఐ హబ్‌కు సంబంధించిన ప్రణాళికలను పంచు కునేందుకు ప్రధానితో మాట్లాడానని, ఈ ఏఐ హబ్ ఓ కీలక మైలురాయిగా నిలవనుందని అన్నారు.



## దేశంలో మొదటి ఎఐ సిటీగా మారనున్న విశాఖ

విప్లవాత్మక మార్పులకు ఇదో శుభసూచిక

విజినరీ లీడర్ చంద్రబాబు దూర్పష్టికి తార్కాణం

ఎక్స్ వేదికగా డిప్యూటి సిఎం పవన్



## గ్రూప్-2 విజేతలకు 18న నియామక పత్రాలు

సిఎం రేవంత్ చేతుల మీదుగా శిల్పకళా వేదికలో అందచేత

ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అభ్యర్థితో పాటు వారి కుటుంబ సభ్యులను సాయంత్రం 4 గంటల లోపు శిల్పకళా వేదికలో అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.



కదులుతున్న బస్సులో మంటలుప్రయాణికుల్లో

## 15మంది సజీవ దహనం

బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సమీపంలోని అర్మీ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక కార్యక్రమాలు చేపట్టారు. అగ్నిమాపక శకటాలు రంగంలోకి దిగి చుట్టుపక్కలకు మంటలు విస్తరించకుండా వెంటనే అదుపులోనికి తెచ్చాయి.



## తుమ్మల, పొన్నంలకు మానవత్వం ఉందా

మాగంటి సునీతను అవమాన పరుస్తారా

మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాస గౌడ్



## రిజర్వేషన్లు బిసిల హక్కు

ఎవరి దయాదాక్షిణ్యాలతో ఇచ్చేవి కావు

కొన్ని పార్టీలవి రెండు నాల్కల ధోరణి

తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం



## 42శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం

కాంగ్రెస్ పార్టీ బిసిలకు అండగా జివో ఇచ్చింది

హైకోర్టు జీవోను కొట్టేయడం బాధాకరం

సుప్రీంలో గట్టిగా వాదనలు వినిపంచేందుకు సిద్ధం

అభిషేక్ మను సంఘ్వితో చర్చించామన్న పిసిసి చీఫ్



బిసి రిజర్వేషన్లు అడ్డుకున్న

## బిజెపి, బిఆర్ఎస్

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో తట్టుకోని బిఆర్ఎస్

మంత్రి కొండా సురేఖ మండిపాటు

## సామాన్యులకు చుక్కలు చూపుతున్న బంగారం



సంపన్నులను కలవర పెడుతున్న ధరలు

లక్షా 30 వేలు దాటేసిన బంగారు తులం ధర



## కుటుంబ కలహాల నేపథ్యం

ఇద్దరు పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

## తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు

న్యూఢిల్లీ: తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిట్ అధికారులు అడిగిన సమాచారం ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు ఇవ్వాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసులో క్లౌడ్, యాపిల్ క్లౌడ్ సమాచారం ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. యూజర్, పాస్‌వర్డ్‌ల సమాచారం ఇవ్వాలని జస్టిస్ నాగరత్న ధర్మాసనం ఆదేశించింది. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో సమాచారం తీసుకోవాలని సిట్‌కు సూచించింది. సమాచారం చెరిపేందుకు యత్నించినట్లు తేలితే తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని కోర్టు పేర్కొంది. ఈ మేరకు ఈ కేసులో ప్రధాన నిందితుడు, మాజీ డీఎస్పీ ప్రభాకర్ రావు సిట్ అధికారులు కోరిన సమాచారాన్ని తప్పనిసరిగా అందించాలంటూ సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ నాగరత్న ధర్మాసనం ఈ ఆదేశాలను జారీ చేస్తూ, దర్యాప్తు ప్రక్రియలో సహకరించడం ప్రతి నిందితుడి బాధ్యత. సిట్ అడిగిన వివరాలు ఇవ్వకపోవడం చట్టవిరుద్ధం, అని వ్యాఖ్యానించింది. ముఖ్యంగా ప్రభాకర్ రావు తన క్లౌడ్ డేటా, అలాగే యాపిల్ క్లౌడ్‌లో ఉన్న సమాచారం మొత్తం సిట్‌కు అందించాలన్నది కోర్టు స్పష్టం చేసింది.

అదేవిధంగా, ఆన్‌లైన్ ఖాతాలకు సంబంధించిన యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లు కూడా సిట్ అధికారులు పొందేలా చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే, ఆ సమాచారం సేకరణ సమయంలో ఫోరెన్సిక్ నిపుణులు తప్పనిసరిగా హాజరై ఉండాలని కూడా కోర్టు సూచించింది. ఇది దర్యాప్తు పారదర్శకతను నిర్ధారించడమేనని పేర్కొంది. తద్వారా, సిట్ అధికారులు ఫోరెన్సిక్ బృందం సమక్షంలో డిజిటల్ ఆధారాలను సేకరించి దర్యాప్తును కొనసాగించవచ్చు. ప్రభాకర్ రావు లేదా ఇతర నిందితులు ఆ సమాచారాన్ని చెరిపేందుకు లేదా మార్చేందుకు యత్నించినట్లు తేలితే, ఆ అంశంపై తదుపరి కఠిన చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు హెచ్చరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈ తీర్పు సిట్ దర్యాప్తుకు మరింత బలం చేకూర్చనుంది. డిజిటల్ ఆధారాలు సేకరణకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన స్పష్టమైన మార్గదర్శకాలు, ఈ కేసులో కొత్త మలుపు తిప్పే అవకాశముందని న్యాయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక ప్రభాకర్ రావు సిట్ ఆదేశాలను పాటించి వివరాలు సమర్పిస్తారా లేదా అనే అంశం, రాబోయే రోజుల్లో ఈ కేసు దిశను నిర్ణయించనుంది.

## దేశంలో మొదటి ఎఐ సిటీగా మారనున్న విశాఖ

అమరావతి: దేశంలోని మొదటి ఎఐ సిటీగా విశాఖ మారబోతోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా ఆనందం వ్యక్తం చేశారు. సిటీ ఆఫ్ డెస్టినీ నుంచి వికసిత్ భారత్ దిశగా చారిత్రాత్మక అడుగు పడిందన్నారు.. ఈ ప్రాజెక్ట్ అందరికీ ఉపయోగపడుతుంది. యువత, రైతులు, వైద్యులు, మత్స్యకారులు, వ్యాపారవేత్తలు, మహిళలు, విద్యార్థుల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు. విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం ఢిల్లీ వేదికగా ఏపీ ప్రభుత్వం.. గూగుల్‌తో చారిత్రక ఒప్పందం కుదుర్చుకున్న విషయం విదితమే.. ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఏపీ మంత్రి నారా లోకేష్, గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ సహా పలువురు గూగుల్ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఇక, విశాఖకు గూగుల్ డేటా సెంటర్‌పై ఎక్స్‌లో పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు .. గూగుల్ 15 బిలియన్ డాలర్లతో ఎఐ డేటా సెంటర్‌తో విశాఖకు ప్రపంచ స్థాయి గుర్తింపు పొందుతుందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వం ప్రధాన ప్రేరణగా పేర్కొన్నారు పవన్ కల్యాణ్.. విశాఖలో ఎఐ డేటా సెంటర్ సాధన సీఎం చంద్రబాబు నాలుగు దశాబ్దాల విజనరీ లీడర్‌షిప్‌కు నిదర్శనంగా అభివర్ణించిన ఆయన.. ఎఐ టెక్నాలజీతో ప్రతి పౌరుడి జీవన ప్రమాణాలు

మెరుగుపరచాలన్న లక్ష్యం.. ప్రభుత్వం మాత్రమే కాదు, ఈ కొత్త ప్రగతి యుగానికి అందరం అవసరం అన్నారు. యువత కొత్త ఆవిష్కరణలు చేయాలి, విద్యావేత్తలు పరిశోధనలో ముందుండాలి.. పౌరులు చురుకుగా పాలుపంచుకోవాలి, పరిశ్రమలు విస్తరణకు ముందుకు రావాలి. భవిష్యత్ భారత నిర్మాణంలో విశాఖ కీలక కేంద్రంగా అవతరించనుంది.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ చారిత్రాత్మక భాగస్వామ్యం అవుతుంది.. 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి వస్తుందన్నారు. ఈ ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్, దేశం డిజిటల్ రంగంలో కొత్త దిశగా అడుగుపెట్టనుంది అన్నారు పవన్ కల్యాణ్.. వేలాది ఉద్యోగావకాశాలు సృష్టించబోతున్న డేటా సెంటర్ ప్రాజెక్ట్ ఇది.. యువతకు ఆధునిక టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్కిల్స్‌లో కొత్త అవకాశాలు వస్తాయి.. డిజిటల్ యుగంలో భారత స్థాయిని గ్లోబల్ లీడర్‌గా బలోపేతం చేసే ప్రాజెక్ట్ ఇది.. దీనిని సహకారం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, మంత్రి నారా లోకేష్, గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

## గ్రూప్-2 విజేతలకు 18న నియామక పత్రాలు

హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్-2 అభ్యర్థులకు ఈనెల 18 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. 18 తేదీ సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సి.ఎస్. సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రూప్-2 ద్వారా ఎంపికైన 783 మంది అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందిస్తారని తెలిపారు. వీరిలో దాదాపు 16 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారని. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులందరినీ ఆహ్వానిస్తున్నట్లు సి.ఎస్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అభ్యర్థితో పాటు వారి కుటుంబ సభ్యులను సాయంత్రం 4 గంటల లోపు శిల్పకళా వేదికలో అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, సాధారణ పరిపాలన, రెవిన్యూ, వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ,

హోం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి ప్రభుత్వ సర్వీస్ పట్ల ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

# 42శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం



న్యూఢిల్లీ: తెలంగాణ ప్రభుత్వం ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చిందని.. ఇందుకోసం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో చారిత్రాత్మకమని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజల జీవితాలు బాగుపరచాలని చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. అడుగడుగున బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తూ వచ్చినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఎక్కడ వెనక్కు తగ్గలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృతంలో ముందుకు వెళ్లామని చెప్పారు. ఆర్డినెన్స్ తీసుకొచ్చి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లేందుకు పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించామని.. కానీ రాష్ట్ర హైకోర్టు జీవో 9 పై స్టే విధించిందన్నారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని పీసీసీ చీఫ్ అన్నారు. పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించినప్పటికీ స్టే విధించారని తెలిపారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం తరపున ఎస్ఎల్పీ దాఖలు చేశామని.. సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో దాదాపు గంట పాటు చర్చించినట్లు చెప్పారు. అన్ని విషయాలను కూలంకుషంగా చర్చించామన్నారు. గురువారానికి కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. హైకోర్టు పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని చెప్పిన నేపథ్యంలో బాధతో సుప్రీంకోర్టుకు వచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో పిటిషన్ వేశామని.. న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే విధంగా అసెంబ్లీలో బిల్లు పెడితే అన్ని పార్టీలు మద్దతు తెలిపాయని.. కానీ ఇప్పుడు మాట మార్చి బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. 42? రిజర్వేషన్లు ఎక్కడా తగ్గకుండా ముందుకు వెళ్తున్నామని.. సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. తమది న్యాయబద్ధమైన కోరిక అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో మహేష్ గౌడ్ మంగళవారం భేటీ అయ్యారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం తరపున గట్టి వాదనలు వినిపించాలని సీనియర్ న్యాయవాదిని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

# తుమ్మల, పొన్నంలకు మానవత్వం ఉందా

హైదరాబాద్:మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లకు మానవత్వం ఉందా? వాళ్లు మనుషులేనా? అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఆడబిడ్డ అయిన మాగంటి సునీతను అవమానించడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గోపన్న అమర్ రహే అంటుంటే, తన భర్త గోపినాథ్‌ను గుర్తు చేసుకొని మాగంటి సునీత ఏడుస్తుంటే



డ్రామా అంటారా తుమ్మల నాగేశ్వరరావు? కమ్మ సామాజిక వర్గం ఓటు వేస్తే గెలిచిన తుమ్మల, అదే వర్గానికి చెందిన నేత గోపినాథ్ సతీమణిని డ్రామా అంటారా? అని ప్రశ్నించారు. మాగంటి సునీతకు మంత్రుల వ్యాఖ్యలు తీవ్ర మనస్తాపం కలిగించాయని, వారు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రుల మాటలను తెలంగాణ ఆడబిడ్డలు గమనించాలి అని ఆయన వ్యాఖ్యానించారు.

యువకుడు..అలాగే, ప్రెస్ మీట్ సమయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి మంత్రుల పక్కనే కూర్చున్నా, ఆడబిడ్డ అవమానింపబడుతుండగా మౌనంగా ఉన్నారని గౌడ్ విమర్శించారు. రాజీవ్ గాంధీ చనిపోయినప్పుడు పార్టీలకతీతంగా అందరం బాధ పడ్డామని, ఇప్పుడు మాగంటి సునీత తన భర్తను

గుర్తుచేసుకొని ఏడుస్తుంటే దాన్ని డ్రామా అంటారా? ఇది సిగ్గుచేటు అని మండిపడ్డారు. మాగంటి సునీత భావాలను దెబ్బతీసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లు వెంటనే క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

# సామాన్యులకు చుక్కలు చూపుతున్న బంగారం

**సంపన్నులను కలవర పెడుతున్న ధరలు**

**లక్షా 30 వేలు దాటేసిన బంగారు తులం ధర**



హైదరాబాద్:సామాన్యులను దూరం చేసుకుంటున్న బంగారం సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు, పండగల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తోంది. హైదరాబాద్‌లో రూ.1.30 లక్షలు దాటి పరుగులు పెడుతోంది.మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3,000 ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది.మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో తులం బంగారం ధర రూ.2,720 పెరిగి మునుపెన్నడూ లేనివిధంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,830కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,21,150గా ఉంది. ఇక హైదరాబాద్‌లో కిలో వెండి ఒక్కరోజులోనే రూ.3వేలు పెరిగి రూ.1,86,200కి చేరింది. 2025లో బంగారం ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే దాదాపు 50 శాతానికి పైగానే ధరలు పెరిగాయి. 2022తో పోలిస్తే మొత్తం పెరుగుదల 140 శాతానికి చేరుకుంది. ఈ నెల 18న ధనత్రయోదశి వస్తున్నది. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. అయితే మార్కెట్‌లో ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా.. అప్పటికల్లా రేట్లు ఇంకా పెరిగిపోవచ్చన్న అంచనాలైతే ఉన్నాయి. ఇదే జరిగితే 24 క్యారెట్ గోల్డ్ 10 గ్రాములు రూ.1,50,000

దాటిపోవచ్చన్న అభిప్రాయాలైతే బలంగా వినిపిస్తున్నాయి. అటు వెండి ధర కూడా భారీగా పెరుగుతోంది. దాదాపు రూ.2 లక్షలకు చేరువైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.1,85,763గా ఉంది. అంతర్జాతీయ విపణిలోనూ పసిడి ధర విపరీతంగా పెరుగుతోంది. ఔన్సు ధర 4,115 డాలర్లుగా ఉంది. ఔన్సు వెండి ధర 51 డాలర్లు దాటింది. అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈక్రమంలోనే గోల్డ్ ఈటీఎఫ్‌లకు గిరాకీ విపరీతంగా ఉంటోంది. సెప్టెంబరులో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్)లో నిధుల ప్రవాహం పెరిగింది. ఆగస్టులో వీటిలోకి రూ.2,190 కోట్ల పెట్టుబడులు రాగా, సెప్టెంబరులో ఈ మొత్తం నాలుగింతలై రూ.8,363 కోట్లకు చేరింది. మరోవైపు, ధనత్రయోదశితో పాటు రాబోయే పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో పసిడికి మరింత డిమాండ్ ఉంటుందని బులియన్ వర్గాలు అంచనా వేశాయి. వచ్చే ఏడాది ఆరంభం నాటికి బంగారం ధర రూ.1.50 లక్షలకు చేరొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# హైకోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చింది

**రిజర్వేషన్ల ఆశలపై నీళ్లు చల్లారు**

**బంద్‌తో బిసిల ఆకాంక్షను వెల్లడిస్తాం**

**బంద్ పోస్టర్ ఆవిష్కరణలో ఆర్. కృష్ణయ్య**

హైదరాబాద్: బీసీల వాదన వినకుండా తెలంగాణ హైకోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చిందని బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి కన్వీనర్ ఆర్.కృష్ణయ్య వ్యాఖ్యానించారు. తామంతా రిజర్వేషన్ల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో నోటికాడ బుక్క ఎత్తిపోయిందన్నారు. ఇది తమను ఎంతగానో ఆందోళనకు గురిచేసిందన్నారు. మంగళవారం బీసీ సంఘాల తెలంగాణ బంద్ పోస్టర్స్‌ని ఆర్.కృష్ణయ్య, కోదండరాం, జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘాల నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్స్‌పై హైకోర్టు స్టే ఇవ్వడంతో న్యాయం జరుగలేదని పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇచ్చి బీసీల నోటికాడి ముద్దను లాక్కుందని విమర్శించారు. బీసీలకు అవమానం, అన్యాయం జరిగిందని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

బీసీ సంఘాలు చెప్పిన అంశాలు ఆమోదయోగ్యంగా ఉన్నాయని టీజేఎస్ అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. బీసీ బంద్‌కి ఇప్పటికే సంపూర్ణ మద్దతు ప్రకటించామని కోదండరాం పేర్కొన్నారు.

బీసీ రిజర్వేషన్స్‌ని అడ్డుకోవద్దని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ నెల 18వ తేదీన నిర్వహించే తెలంగాణ బంద్‌కి సంపూర్ణ మద్దతు తెలపాలని బీసీ జేఏసీ తెలంగాణ జన సమితి నేతలు తమ కార్యాలయానికి వచ్చి అడిగారని తెలిపారు. తమ కంటే ముందే బంద్‌కి కోదండరాం సంపూర్ణ మద్దతు తెలిపారని గుర్తుచేశారు. కోదండరాం మద్దతుతో బంద్ వందశాతం సక్సెస్ అయినట్లేనని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన నాయకుడు కోదండరాం అని ప్రశంసించారు. తెలంగాణలోని రెండున్నర కోట్ల బీసీల హక్కుల కోసం ఈ బంద్ చేస్తున్నట్లు వివరించారు. తెలంగాణ సమాజం ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కులగణన చేపట్టిందని గుర్తుచేశారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్స్ కోసం బిల్లు రూపకల్పన చేశారని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీసీల నోటికాడి ముద్దను కొంతమంది లాక్కుంటున్నారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్స్ వ్యతిరేకులారా.. జనాభా దామాషా ప్రకారం తమ వాటా తమకు కావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని సూచించారు.

## ఎపి హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తుల బదిలీ



**న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తులు బదిలీ అయ్యారు. గుజరాత్ హైకోర్టు నుంచి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్, అలహాబాద్ హైకోర్టు నుంచి జస్టిస్ దూండి రమేష్, కలకత్తా హైకోర్టు నుంచి జస్టిస్ సుబేందు సమంత బదిలీ అయ్యారు. ఈ ముగ్గురు జడ్జిలను ఏపీ హైకోర్టుకు బదిలీ చేయాలని గతంలో సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. కొలీజియం సిఫారసు మేరకు ముగ్గురు న్యాయమూర్తుల బదిలీకి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ్ము తాజాగా ఆమోదం తెలపగా.. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## కదులుతున్న బస్సులో మంటలు



ప్రయాణికుల్లో 15మంది సజీవ దహనం

జైసల్మేర్: రాజస్థాన్‌లోని జైసల్మేర్ లో మంగళవారంనాడు ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. థైయాట్ ప్రాంతంలోని మిలటరీ స్టేషన్ సమీపంలో కదులుతున్న ప్రైవేటు ట్రావెల్ బస్సులో మంటలు చెలరేగి 15 మంది సజీవదహనమయ్యారు. మరో 25 మంది గాయపడ్డారు. బస్సులోంచి దట్టమైన పొగలు రావడంతో డ్రైవరు వెంటనే బస్సులు నిలిపివేశారు. నేషనల్ హైవేపై బస్సు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకోవడంతో కిలోమీటర్ల వరకూ వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సమీపంలోని అర్మీ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక కార్యక్రమాలు చేపట్టారు. అగ్నిమాపక శకటాలు రంగంలోకి దిగి చుట్టుపక్కలకు మంటలు విస్తరించకుండా వెంటనే అదుపులోనికి తెచ్చాయి. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా కాలిపోయింది. అయితే అగ్నిప్రమాదానికి కారణం ఏమిటనేది వెంటనే తెలియలేదు.

## రిజర్వేషన్లు బిసిల హక్కు



హైదరాబాద్:రిజర్వేషన్లు బీసీల హక్కు అని, ఎవరి దయా దాక్షిణ్యాల మీద ఇచ్చేవి కాదని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం అన్నారు. జనాభా దామాషా పద్ధతిలో వారికి రావాల్సిన హక్కు ఉందన్నారు. ఎంతోకాలంగా వారు రాజకీయంగా అవకాశాలు అందిపుచ్చుకోలేక పోతున్నారని అన్నారు. రిజర్వేషన్లు మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం చూపగలవని అన్నారు.

మానత్వపు పునాదులపై కొత్త సమాజం ఏర్పాటు చేసేందుకే అవి ఉన్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రిజర్వేషన్ల సాధన కోసం ప్రొఫెసర్ పీఎల్. విశ్వేశ్వర్‌రావు నేతృత్వంలో ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇతర సంఘాలతో కలిసి ఈ కమిటీ కృషి చేస్తుందన్నారు. రిజర్వేషన్ల అంశంపై కొన్ని పార్టీలు ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయి. కేసులు వేసిన వ్యక్తులకు మద్దతు తెలుపుతూ.. బీసీలకు అన్యాయం జరిగిందని ప్రచారం చేస్తున్నాయి. తెజసకి రెండు నాలుకల ధోరణి లేదు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు తెలుపుతుంది. కేంద్రంపైన ఒత్తిడి తీసుకొచ్చి బీసీ బిల్లును ఆమోదించేందుకే మా పోరాటం అని అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ర్యాలీలు, సమావేశాలు, ధర్నాలు నిర్వహిస్తామని తెజస ఉపాధ్యక్షుడు పీఎల్. విశ్వేశ్వర్‌రావు అన్నారు. సుప్రీం కోర్టులో న్యాయపరంగా పోరాటం చేస్తామన్నారు. 16న గవర్నర్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్లపై తెజస పలు తీర్మానాలు చేసింది. బీసీ సంఘాలు 18న నిర్వహించే బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించింది. మరోవైపు బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇవ్వడంలో న్యాయం లేదని ఎంపీ, బీసీ రిజర్వేషన్ల సాధన సమితి కన్వీనర్ ఆర్. కృష్ణయ్య తెలిపారు. స్టే ఇవ్వడం ద్వారా బీసీల నోటికాడ ముద్దను లాక్కుందని వ్యాఖ్యానించారు. బీసీల వాదన వినకుండా కోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చిందన్నారు.

## కుటుంబ కలహాల నేపథ్యం

ఇద్దరు పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య



హైదరాబాద్: హైదరాబాద్ బాలానగర్ ప్రాంతంలో విషాద ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల కారణంగా ఓ తల్లి తన ఇద్దరు చిన్నారులను హత్య చేసి, ఆ తర్వాత భవనం పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనలో మృతురాలును చల్లారి సాయిలక్ష్మి (27)గా గుర్తించారు. ఆమె భర్త అనిల్ కుమార్ తో కలిసి పద్మారావు నగర్ ఫేజ్-1, బాలానగర్ లో నివాసం ఉంటోంది. సాయిలక్ష్మికి ఇద్దరు కవల పిల్లలు చేతన్ కార్తికేయ, లాస్యతవల్లి ఉన్నారు. తాజాగా అందిన సమాచారం మేరకు గత కొంతకాలంగా భర్తతో వచ్చిన కుటుంబ విభేదాలు, వ్యక్తిగత సమస్యల నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి గురైన సాయిలక్ష్మి, ఆవేశంతో తన ఇద్దరు పిల్లలను చంపి అనంతరం బిల్డింగ్ పై నుంచి దూకి ప్రాణాలు తీసుకుంది. ఈ ఘటనతో ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# రేకలకుంట పంచాయతీలో డ్రెయినేజీ సదుపాయాల పరిశీలన

**బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి**



టి.రామాపురం ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి.మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు, బి.మఠం టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సబ్బారెడ్డి సూచనలతో, గ్రామాలలో డ్రెయినేజీ కాలువల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు, నాయకులు సంయుక్తంగా కృషి చేస్తున్నారు.ఈ సందర్భంగా టిడిపి మండల యువ నాయకుడు కానాల మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఆర్‌డబ్ల్యుసిఇ విభాగం ఏఈ వెంకటేశ్వర్లు, రేకలకుంట పంచాయతీ సచివాలయ సెక్రటరీ శ్రీనివాసులు రెడ్డి, పంచాయతీ ఏఈ నాగార్జునలు డ్రెయినేజీ లైన్‌లను పరిశీలించారు. సమస్యాత్మక ప్రాంతాలపై నివాసితులతో చర్చించి త్వరితగతిన పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుజ్జు రామాంజనేయులు, పుటాల శివ యాదవ్, గంగన్న, మధు, రాజారత్నం,దాసు, డెన్ని, తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్.. బార్స్ యజమానులతో సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ ల సమావేశం

**ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



పోలీసుల సూచనలుసిద్దిపేట పట్టణంలో ట్రాఫిక్ సౌకర్యాల మెరుగుదల, పార్కింగ్ నియంత్రణ మరియు ప్రజా భద్రత పరిరక్షణ దృష్ట్యా సమావేశం జరిగింది.

ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వ్యాపారాల్లో నిర్వహించుకోవాలి.నిబంధనలు పాటించిన వారికి పోలీస్ సహకారం ఎప్పుడూ ఉంటుంది.

ఈ సమావేశానికి ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ , ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, వన్ టౌన్ సిఐ వాసుదేవరావు, టూ టౌన్ సిఐ ఉపేందర్ పాల్గొన్నారు.

సిద్దిపేట పట్టణంలోని అన్ని వైన్స్ మరియు బార్స్ యజమానులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూ.

పార్కింగ్ వ్యవస్థ తప్పనిసరి

ప్రతి వైన్ షాప్, బార్ యజమాని తమ వద్ద కస్టమర్ల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేయాలి. రోడ్డు పక్కన లేదా బార్ ముందు వాహనాలను అడ్డదిడ్డంగా నిలిపరాదు.

సెక్యూరిటీ గార్డ్ నియామకం

ప్రతి వైన్ షాప్ వద్ద కనీసం ఒక సెక్యూరిటీ గార్డ్ ఉండాలి. వాహనాల క్రమబద్ధమైన పార్కింగ్ మరియు కస్టమర్ నియంత్రణ బాధ్యత సెక్యూరిటీ సిబ్బంది చూసుకోవాలి.

సీసీ కెమెరాలు తప్పనిసరి

ప్రతి బార్, వైన్ షాప్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. ఫుటేజ్ డేటా 30 రోజులు తప్పనిసరిగా ఉంచి, పోలీసు శాఖ అడిగినప్పుడు అందుబాటులో ఉంచాలి.

బార్, వైన్ షాప్ ముందు తినుబండారాల బండ్లు లేదా ఇతర వ్యాపారాలు చేసే వారు ట్రాఫిక్ కు ఇబ్బంది కల్గించరాదు ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎలాంటి చర్యలపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సర్వే లైన్ క్లియర్‌గా ఉంచాలి

షాపు ముందు రోడ్డు సర్వే లైన్, ఎటువంటి అడ్డంకులు లేకుండా ఉంచాలి. ట్రాఫిక్ క్రమబద్ధంగా సాగేందుకు అందరూ సహకరించాలని సూచించారు.

లైటింగ్ రాత్రి వేళల్లో సరిపడా లైటింగ్ ఉండాలి. షాపు యజమానుల బాధ్యతగా పేర్కొన్నారు.

ప్రజల సౌకర్యం కోసం వ్యాపారులు, యజమానులు సమాన బాధ్యత వహించాలి.

చట్టాన్ని పాటించడం మనందరి బాధ్యత. ఎవరూ తమ వ్యాపార లాభాల కోసం ప్రజలకు ఇబ్బందులు కలిగించకూడదు.

ఈ సభలో పాల్గొన్న ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, వన్ టౌన్ సిఐ వాసుదేవరావు, టూ టౌన్ సిఐ ఉపేందర్ గార్లు కూడా ట్రాఫిక్ క్రమశిక్షణ, భద్రతా చర్యల ప్రాముఖ్యతపై సూచనలు ఇచ్చారు.

వైన్స్ మరియు బార్స్ యజమానులు పోలీసు శాఖతో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ అన్నారు.

# వీఆర్ఏలకు పే స్కేల్ జీతాల కోసం

## 15న విజయవాడలో ధర్నాను జయప్రదం చేయండి !!

**బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి**



రెవెన్యూ శాఖలో గ్రామ ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో రైతులకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా పనిచేస్తున్న విఆర్ఏ లకు పేస్కేల్ జీతాలు చెల్లించి, వారి కుటుంబాలను ఆదుకోవాలని సిఐటియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, వీఆర్ఏ గౌరవ అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్ వీఆర్ఏ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,కొరముట్ల సుధాకర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, జిల్లా నాయకులు, పంది కాళ్ల మణి, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (గ్రామ సేవకుల సంఘం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ అలంకార్ సెంటర్‌లో గల ధర్నా చౌక్ నందు రిలే నిరాహార దీక్షలను రెండు రోజుల నుంచి చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అక్టోబర్ 15న రేపు జరిగే ధర్నా లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.గత 8 ఏళ్ళుగా జీతాలు పెరగక పోవడంతో విఆర్ఎల కుటుంబాలు అర్ధాకలితో కాలం కడుపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయే గాని విఆర్ఎల జీవితాలలో మార్పులు రావడంలేదని, గత ఎన్నికలకు ముందు నారా చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే విఆర్ఏ ల జీతాలు పెంచుతామని హామీ ఇచ్చారు. గద్దెనెక్కి 15 నెలలు గడుస్తున్న నేటికీ జీతాలు పెంచలేదని వారు విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా మోపిన నైట్ డ్యూటీలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులలో విఆర్ఓ, రికార్డ్ అసిస్టెంట్, అటెండర్, నైట్‌వాచ్‌మెన్‌పోస్టులను భర్తీ చేయాలనే డిమాండ్ చేశారు. నామినీలను విఆర్ఎలుగా గుర్తించకుండా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, నరసింహులు, చంద్ర, చలపతి సుబ్బరాయుడు, ఆనందు, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో మెప్మా ఆధ్వర్యంలో తాత్కాలిక షాపుల నిర్మాణానికి స్థలాల పరిశీలన

**నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, అక్టోబర్ 14 :**



ఏపీ లో పట్టణ పేదల పేదరిక నిర్మూలనకు కీలక పాత్ర పోషిస్తున్న మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పవర్టీ ఇన్ మ్యూనిసిపల్ ఏరియాస్ (మెప్మా) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల (గ్రూపులు) ఉత్పత్తుల మార్కెటింగ్‌కు తాత్కాలిక షాపుల నిర్మాణానికి మంగళవారం మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని ప్లాట్‌ఫారమ్‌లకు సంబంధించిన స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2007లో స్థాపించబడిన ఈ సంస్థ రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థల్లో (అల్బీలు) స్వయం స్థిరమైన సంస్థలను ప్రోత్సహించడం, బలోపేతం చేయడం మరియు సంరక్షించడం ద్వారా పట్టణ పేదల ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహిస్తోంది.

పట్టణంలోని ఆరు ముఖ్య ప్రాంతాలను – ముఖ్యంగా రహదారి రోడ్ మార్జిన్‌లు, వాణిజ్య కేంద్రాల సమీపంలో ఉన్న ప్రదేశాలు – పరిశీలించిన ఈ బృందం, వ్యాపారానికి అనువున్న ప్లాట్‌ఫారమ్‌ల నిర్మాణానికి అనుకూలతను అంచనా వేసింది. ఈ ప్లాట్‌ఫారమ్‌ల నిర్మాణం, మెప్మా సభ్యులకు అప్పందుకోవడం నరసరావుపేట మున్సిపాలిటీ బాధ్యతగా ఉందని, ఇక్కడ మెప్మా ఐరన్ కంటైనర్లు, మోడ్యులర్ వెండింగ్ యూనిట్ల వంటి తాత్కాలిక షాపులను ఏర్పాటు చేస్తారని అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఇలాంటి మోడ్యులర్ వెండింగ్ మార్కెట్లకు రూ. 26.10 కోట్లు కేటాయించబడినట్టు తెలిపారు. 580 షాపులకు సంబంధించిన ప్రాజెక్టులు గ్రూపుల బ్యాంకు రుణాలు, మెప్మా మద్దతు మరియు మున్సిపల్ నిధుల ద్వారా అమలు చేస్తున్నారని తెలిపారు.

ఈ తాత్కాలిక షాపుల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని 2.74 లక్షల గ్రూపులకు చెందిన 22.62 లక్ష మంది మహిళలు తమ ఉత్పత్తులను – హస్తకళలు, ఆహార పదార్థాలు, వ్యవసాయ ఉత్పత్తులు వంటివి – మార్కెటింగ్ చేసుకోవచ్చని అన్నారు., ఇది మెప్మా కార్యక్రమాల్లో భాగంగా 123 అల్బీల్లో అమలవుతోందని తెలిపారు. “మెప్మా ద్వారా ఏర్పాటు చేసే ఈ తాత్కాలిక షాపులు స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక స్వావలంబనకు మార్గం సుగమం చేస్తాయని అన్నారు. నరసరావుపేట పట్టణంలోని ఆరు ప్రాంతాల్లో ఈ స్థలాలు ఎంపిక చేసిన తర్వాత, రోడ్ మార్జిన్‌లలో ప్లాట్‌ఫారమ్‌లు నిర్మించి, మెప్మా సభ్యులకు అప్పందుకుంటామన్నారు. ఐరన్ కంటైనర్లు, మోడ్యులర్ యూనిట్లతో తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసి, గ్రూపులు తమ ప్రొడక్టులను విక్రయించుకోవడానికి అవకాశం కల్పిస్తామన్నారు. ఇది మా నియోజకవర్గంలోని గ్రూపుల మహిళల ఆర్థిక ఎదుగుదలకు కీలకమైనదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22.62 లక్ష మంది మహిళలు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రతి నెలా సగటున రూ. 5,000 నుంచి రూ. 15,000 వరకు అదనపు ఆదాయం సంపాదిస్తున్నారు” అని ఎమ్మెల్యే అన్నారు. మెప్మా కార్యక్రమాలు డెయ్-నల్మ్ (డెవలప్మెంట్ ఆఫ్ వుమెన్ అండ్ చైల్డ్రన్ ఇన్ అర్బన్ ఏరియాస్) కింద రాష్ట్రంలో పట్టణ మహిళల సాధికారతకు ముఖ్యమైనవి. ఇటీవల మెప్మా, ఓఎన్‌డీసీ, మైస్టోర్, హోమ్‌ట్రయాంగిల్ వంటి ఈ-కామర్స్ భాగస్వాములతో ఎమ్‌ఓయూలు కుదుర్చుకుని గ్రూపుల ఉత్పత్తులకు ఆన్‌లైన్ మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తోంది. అలాగే, రాపిడో వంటి ఆప్‌లతో భాగస్వామ్యం ద్వారా 1,000 మంది మహిళలకు డ్రైవర్ ఉద్యోగాలు కల్పించారు. ఈ వంటి మార్కెటింగ్ ప్లాట్‌ఫారమ్‌లు గ్రూపుల ఆదాయాన్ని గణనీయంగా పెంచుతున్నాయని, పట్టణాల్లో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లు త్వరలోనే ఏడు నగరాల్లో ఏర్పాటు అవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా నరసరావుపేట పట్టణంలోని గ్రూపులు తమ ఉత్పత్తులకు మార్కెట్ లభించడంతో ఆర్థికంగా బలపడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ అధికారులు, మెప్మా సిబ్బంది, స్థానిక గ్రూపు ప్రతినిధులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

# పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి ని కలిసిన NSUI నాయకులు.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం కి వనపర్తి జిల్లా కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు అబ్జర్వర్, పుదుచ్చేరి మాజీ ముఖ్య మంత్రి వి. నారాయణస్వామి వనపర్తి కి వచ్చిన సందర్భంగా వనపర్తి జిల్లా NSUI నాయకులు అందరూ కలిసి వారికి ఫ్లవర్ బోక్వెట్ ,శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికిన NSUI జిల్లా నాయకులు బి శ్రీకాంత్ , గంధం కుమార సంగక్కర , పవన్ , భాను , అనిల్ ,అశోక్ యాదవ్ , శివ , శ్రీకాంత్ చారి , దిలీప్ పాల్గొన్నారు.

# ఆడబిడ్డలు అన్ని రంగాల్లో రాణించాలి

**రాయచోటి ,అక్టోబర్ 14: (ఉదయం ప్రతినిధి)**



ఆడబిడ్డలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నమయ్య జిల్లా శ్రీ శ్రీ సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ హైమావతి పేర్కొన్నారు మంగళవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మహిళలు బాలికలు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ స్త్రీ లేనిదే సృష్టి లేదు.నేటి బాలికే...రేపటి తల్లి.ఆడబిడ్డల చదువు...ఆ ఇంటికి వెలుగు. అవుతుందని సూచించారుబాల్యవివాహాలు నిర్మూలిద్దాం..... ఆడబిడ్డలు అన్నిరంగాలలో రాణించేలా ప్రోత్సహిద్దాం. తెలియజేశారుభ్రూణ హత్యలు నియంత్రించి ఆడశిశు వులను రక్షించుకుందాం. వివరించారు ఉమెన్ డెవలప్ మెంట్ %ఢ% చైల్డ్ వెల్ఫర్ డిపార్టుమెంట్,వైద్య ఆరోగ్య శాఖ,విద్యాశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం బారి ర్యాలీ,మానవహారంసమాజంలో స్త్రీ,పురుషులు సమానమేనని,నేటి బాలికే రేపటి తల్లెననీ పేర్కొన్నారు స్త్రీ సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ అధికారిని హైమావతి.అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాలు మేరకు అంతర్జాతీయ బాలికల దినోత్సవం ను పురస్కరించుకొని ఉమెన్స్ చైల్డ్ వెల్ఫర్ సొసైటీ,వైద్య ఆరోగ్య శాఖ,విద్యాశాఖ, గుడ్ నైబర్స్,ప్రజా చైతన్య సేవా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో బారి ర్యాలీ,మానవహారం నిర్వహించి సమాజంలో స్త్రీల యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆడబిడ్డల అభ్యున్నతి కోసం ఇంకో రూపకల్పనలు తీసుకువచ్చాయన్నారు.బాల్య వివాహాలు, భ్రూణ హత్యలు నివారించి ఆడబిడ్డల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు.ప్రస్తుతం పురుషులు సంఖ్య కంటే బాలికల సంఖ్య తగ్గుతుందన్నారు .ఇప్పుడున్న పరిస్థితులలో బాలికల చదువు తల్లిదండ్రులకు బరువు కాకుండా ప్రభుత్వాలే అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు.బాలికలను ఉత్సాహ పరిచేలా,వారిలో ప్రతిభను వెలికి తీసేందుకు కాంపిటీషన్ లు నిర్వహించి జిల్లా కలెక్టర్ చేతుల మీదగా ప్రతిభ కనబర్చే విద్యార్థినులకు బహుమతులు ప్రధానం చేస్తారని తెలిపారు.రాయచోటిలో మానవహారంగా ఏర్పడి ర్యాలీ చేస్తున్న మహిళలు

# ప్రధాని పర్యటన సందర్భంగా శ్రీశైలం నందు భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ డిజిపి .

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



అక్టోబర్ 16 న భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రముఖ పుణ్యక్షేత్రం జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం నందు పర్యటించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ భద్రత ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా డిజిపి ప్రధాని పర్యటించే ప్రదేశాలలో హెలిపాడ్,రోడ్డు మార్గం, భ్రమరాంబ గెస్ట్ హౌస్, శివాజీ స్ఫూర్తి కేంద్రం ,గుడి పరిసర ప్రదేశాలు, సేఫ్ హౌస్ మొదలగు ప్రాంతాలలో పర్యటించి భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిజిపి తో పాటు కర్నూలు రేంజి డిఐజి కోయ ప్రవీణ్ ఐపీఎస్,ఈగల్ టీం ఐజీ ఆకే. రవికృష్ణ ఐపీఎస్, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీఎస్ శఅదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఏ ఎస్ పి ఎం.జావళి ఐపీఎస్ ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ పాల్గొన్నారు.

# డాక్టర్ చిత్తలూరి మణిదీప్ కు ఉత్తమ పరిశోధన పత్ర స్వర్ణ పతకం

## .20 వ దక్షిణ భారత దేశ చెవి, ముక్కు, గొంతు వైద్య సదస్సులో పరిశోధన పత్రం సమర్పించిన డాక్టర్ మణిదీప్‌యువ వైద్యుల విభాగంలో ఉత్తమ పరిశోధన పత్రం

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెవి, ముక్కు, గొంతు అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ నోవాటెల్ హొటల్ లో గత మూడు రోజులుగా జరిగిన సంయుక్త 20 వ దక్షిణ భారతదేశ,43 వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెవి, ముక్కు, గొంతు వైద్యుల సదస్సులో నంద్యాల మధుమణి ఆసుపత్రి చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ మణిదీప్ “స్ఫీనాయిడ్ సైనస్ శస్త్ర చికిత్స” లపై యువ వైద్యుల విభాగంలో సమర్పించిన పరిశోధన పత్రానికి ఉత్తమ పరిశోధన పత్రంగా యువ విభాగంలో బంగారు పతకానికి ఎంపిక చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెవి,ముక్కు, గొంతు వైద్యుల సంఘం నాయకులు డాక్టర్ అప్పారావు, డాక్టర్ మూర్తి, డాక్టర్ రెహమాన్, డాక్టర్ కృష్ణ కిషోర్, డాక్టర్ కుమార్ చౌదరి లు ఈ పురస్కారాన్ని డాక్టర్ మణిదీప్ కు సదస్సు ముగింపు కార్యక్రమంలో అందజేశారు. ఈ పురస్కారం అందుకున్న సందర్భంగా డాక్టర్ మణిదీప్ ను ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ, రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్షులు విజయభాస్కర రెడ్డి, రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య,నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనిల్ కుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత,నంద్యాల గైనకాలజీ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి,డాక్టర్ వసుధ లు అభినందించారు.

# పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి ఏఐసీసీ అబ్జర్వర్.నారాయణస్వామి

**ఉదయం న్యూస్ వనపర్తి.**

వనపర్తి వచ్చిన సందర్భంగా పట్టణంలోని R AND B గెస్ట్ హౌస్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం శాలువల తో సన్మానించినా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ పరిధిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు,సింగిల్ విండో అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు,వనపర్తి పట్టణ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైతం ఆయనకు శాలువాలను, పుష్ప కుర్చీలను ఇచ్చి సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే వారితో ప్రత్యేకంగా సమావేశము పలు అంశాలపై చర్చించారు.



ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ముందుగా వ్యవసాయ ప్రదర్శన స్టాళ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి సంతోష్ కుమార్, ఏడిఏ పద్మ, అసోసియేషన్ డీన్ ఏ జి కాలేజీ సిరిసిల్ల సునీత దేవి, రైతులు తదితరులు పాల్గొన్నారు. తోర్నాల వ్యవసాయ విద్యాలయ విద్యార్థులు మరియు బీజేఆర్ వ్యవసాయ కళాశాల జిల్లెల్ల గడ్డ సిరిసిల్ల విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమ ముగింపు కార్యక్రమంలో ఈ సదస్సునిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఆహారం అందరికీ అవసరం. వ్యవసాయ యూనివర్సిటీ వారి యొక్క రీసర్చ్ ను ప్రజలకుఉపయోగించడానికి కృషి చేస్తున్న విద్యార్థులు నా యొక్క అభినందనలు. విశాలమైన దృక్పథం తో అనేక ప్రయోజనం కోసం రైతులు పంటలు పండిస్తున్నారు.

మన దేశం లో 150 కోట్ల జనాభా ఉన్నాకూడా ఆహారాన్ని అందువ్వగలుగుతున్నాం. కరోనా సమయం లో కూడా ఆహారం గురించి ఎక్కడ ఇబ్బంది కలగ కుండా సగర్వంగా నిలబడగలిగింది అంటే ఆది ఒక్క రైతు వలనే.

నేను 20 సంవత్సరాలు వచ్చే వరకు వ్యవసాయం చేశాను అన్ని పంటలు పండించే ప్రక్రియ గూర్చి పూర్తి అవగాహన ఉంది. గతంలో సంప్రదాయ పద్ధతుల్లో వ్యవసాయ ఉండేది.

మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త వంగడాలను, కొత్త పద్ధతులను వరి, పత్తి ఇతరత్ర పంటలను ఆయా పద్ధతులను అలవర్చుకుని రసాయనాలు వాడకుండా విద్యార్థులు తెలియజేసే రకరకాలైన పద్ధతులు రైతులు అలవర్చుకోవాలి.

యూరియా బాగా వాడడం వలన అనారోగ్యాలకు గురి అవుతున్నారు. అనారోగ్యానికి కారణం రసాయన ఎరువులు వాడడం మూలంగానే నేల, నీరు, గాలి, కలుషితం అవుతుంది. ఈ కలుషితం అయిన నేల నుండి ఆహారాన్ని, నీటిని తాగుతున్నాం, గాలి నీ పిలుస్తున్నాం.

గతం లో లేని రోగాలు ఆరోగ్య సమస్యలు ఇప్పుడు వస్తున్నాయి. దయచేసి మేలి రకమైన పద్ధతుల ద్వారా ఆర్గానిక్ లో వ్యవసాయ పద్ధతులను అలవర్చుకుని అందరం ఆరోగ్యంగా ఆహారాన్ని మంచి యాజమాన్య పద్ధతులు పాటించాలని, ఇది ఒక్క రోజు తో అయ్యేది కాదు మెల్లమెల్లగా మంచి ఆహారాన్ని అందించి అందరికీ జీవనాల్ని అందివ్వడం కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని తెలిపారు.

# హైకోర్టు స్టేపై సుప్రీంలో పిటిషన్!!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




బీసీ రిజర్వేషన్లపై ఎస్ఎల్పీ దాఖలు చేసిన ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెచ్చిన జీవో 9 పై హైకోర్టు స్టే విధించడాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. రిజర్వేషన్ల పెంపుకు సంబంధించి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులతో పాటు, తాజాగా హైకోర్టు తీర్పును కాపీని జత చేసింది. ప్రధానంగా రిజర్వేషన్ల పెంపులో కీలకమైన ఇంద్ర సాహ్నీ వర్సెస్ యూనియన్ గవర్నమెంట్ తీర్పును రిఫరెన్స్ గా పిటిషన్ లో పేర్కొన్నట్లు సమాచారం. ఈ తీర్పు ప్రకారం..రిజర్వేషన్లు 50 శాతం క్యాప్ దాటొద్దని చెబుతోన్నా అది కేవలం విద్యా, ఉపాధి రంగాలకే పరిమితం అని ప్రభుత్వం వాదించనుంది. అందువల్ల రాజకీయ రిజర్వేషన్లకు ఈ తీర్పు అడ్డంకి కాదని పిటిషన్ లో ప్రస్తావించింది. కాగా, ఇటీవల స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు ఉపసంహరించు కునేందుకు స్వేచ్ఛ నిస్తూ డిస్మిస్ చేసింది. ఇదే అంశంపై దాఖలైన పిటిషన్లపై ఈనెల 8,9 న తేదీల్లో సుదీర్ఘంగా విచారణ జరిపిన హైకోర్టు జీవో నెంబర్ 9పై స్టే విధించింది.

# పీఎం కిసాన్‌లో భారీ అక్రమాలు రాష్ట్రాలకు కీలక ఆదేశాలు:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



పీఎం కిసాన్ పథకంలో వెలుగుచూసిన భారీ అక్రమాలు. ఒకే ఇంట్లో భార్యాభర్తలిద్దరూ అక్రమంగా లబ్ధి, దాదాపు 18 లక్షల జంటలు అనర్హులని తేల్చిన కేంద్రంతనిఖీలు పూర్తి చేయాలని రాష్ట్రాలకు ఈ నెల 15 డెడ్‌లైన్? అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం కఠిన చర్యలు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పీఎం-కిసాన్, పథకంలో భారీగా అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. అర్హత లేని లక్షలాది మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నట్లు కేంద్ర వ్యవసాయ-రైతు సంక్షేమ శాఖ నిర్వహించిన తనిఖీల్లో తేలింది. ముఖ్యంగా ఒకే కుటుంబంలో భార్యా భర్తలిద్దరూ పెట్టుబడి సాయం అందుకుంటున్న 31.01 లక్షల అనుమానాస్పద కేసులను అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం, అనర్హుల ఏరివేతకు రంగంలోకి దిగింది. గుర్తించిన అనుమానాస్పద కేసుల జాబితాను ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు పంపి, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని ఆదేశించింది. ఇప్పటివరకు 19.02 లక్షల మంది లబ్ధిదారులను పరిశీలించగా, వారిలో ఏకంగా 17.87 లక్షల మంది 93.98 శాతం, భార్యాభర్తలు ఇద్దరూ ప్రయోజనం పొందుతున్నట్లు నిర్ధారణ అయింది. ఈ తనిఖీల ప్రక్రియను నేటి లోగా పూర్తిచేసి నివేదిక ఇవ్వాలని కేంద్రం అన్ని రాష్ట్రాలకు గడువువిధించింది. నిబంధనలకు విరుద్ధంగా లబ్ధిపీఎం-కిసాన్ మార్గదర్శకాల ప్రకారం, ఒక రైతు కుటుంబంలో భార్య లేదా భర్త.. ఎవరో ఒకరు మాత్రమే పెట్టుబడి సాయం పొందడానికి అర్హులు. కానీ ఈ నిబంధనను చాలామంది ఉల్లంఘిస్తున్నట్లు స్పష్టమైంది. అంతేకాకుండా, ఒకే కుటుంబంలోని మైనర్ పిల్లలు, ఇతర సభ్యులు లబ్ధి పొందుతున్న 1.76 లక్షల కేసులను కూడా కేంద్రం గుర్తించింది. వారసత్వంగా కాకుండా ఇతర మార్గాల్లో భూమిని పొందిన 8.11 లక్షల మంది అనర్హులు కూడా ఈ పథకం కింద డబ్బులు తీసుకుంటున్నారని వెల్లడైంది. భూమి అమ్మిన తర్వాత కూడా పాత యజమానులు, కొత్త యజమానులు ఇద్దరూ లబ్ధి పొందుతున్న 8.11 లక్షల కేసులు కూడా బయటపడ్డాయి. అక్రమాలకు అడ్డుకట్టఇలాంటి లోపాలను సరిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు ప్రారంభించింది. భవిష్యత్తులో అక్రమాలకు తావులేకుండా ఈ ఏడాది జనవరి 1 నుంచి కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి రైతు గుర్తింపు కార్డును తప్పనిసరి చేసింది. చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి సాయం అందించే లక్ష్యంతో 2019 ఫిబ్రవరిలో ప్రారంభమైన ఈ పథకం కింద కేంద్రం ఏటా రూ.6 వేలను మూడు విడతల్లో నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. ఇప్పటివరకు 20 విడతల్లో రూ.3.90 లక్షల కోట్లను పంపిణీ చేసింది. తదుపరి విడత నిధులను దీపావళిలోగా దేశవ్యాప్తంగా ఉన్న అర్హులైన రైతులకు విడుదల చేసే అవకాశం ఉంది.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి.. టీఆర్ఎస్ టెన్షన్?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

తెలంగాణలోని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పొలిటికల్ ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. సిట్టింగు స్థానాన్ని నిలబెట్టుకోడానికి శక్తియుక్తులన్నీ ప్రయోగిస్తున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ కి ఇప్పుడు కొత్త టెన్షన్ పట్టుకుంది.

బీఆర్ఎస్ పూర్వ నామం టీఆర్ఎస్ పేరుతో ఒకరు పోటీలో నిలవడంతో గులాబీ పార్టీ నేతలు అయోమయానికి గురవుతున్నారు. అచ్చు బీఆర్ఎస్ పార్టీని పోలినట్లే జెండా, అజెండా ప్రచారం చేస్తుండటంతో ఓటర్లు గందరగోళానికి గురయ్యే ప్రమాదం ఉందని భయపడుతున్నారు.

గతంలో కూడా పలు ఎన్నికల్లో కారును పోలిన గుర్తులతో బీఆర్ఎస్ పార్టీని ఎన్నికల్లో దెబ్బతీశారు. రోడ్డ రోలర్, చపాతి మేకర్, ఇస్త్రీ పెట్టే ఇలా చాలా ఎన్నికల గుర్తులు బీఆర్ఎస్ కారు గుర్తును పోలినట్లు ఉండటంతో ఓటర్లు అయోమయానికి గురయ్యేవారు. ఎన్నికల ఫలితాల్లో అనామకులకు ఐదారు వేల ఓట్లు పోలవడం చూసి కారుకు డ్యామేజి జరిగిందని చెప్పేవారు. గత ప్రభుత్వంలో కూడా ప్రతిష్టాత్మకంగా జరిగిన హుజూరాబాద్, మునుగోడు ఎన్నికల్లో ఇలాంటి గందరగోళం కారుపార్టీ నేతలను కంటిమీద కునుకు లేకుండా చేసింది.




దీంతో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ముందే మేల్కొంది. కారు గుర్తులా కనిపించే యుగ తులసి పార్టీతో ఎన్నికల్లో పోటీ చేయకుండా ఒప్పందం కుదుర్చుకుంది. యుగ తులసి పార్టీ ఎన్నికల గుర్తు రోడ్డు రోలర్ చూసేందుకు తమ పార్టీ గుర్తు కారు మాదిరిగానే కనిపిస్తోందని బీఆర్ఎస్ ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లింది. రోడ్డు రోలర్ గుర్తును మార్చాలని ఈసీని కోరింది. కానీ, ఈసీ అందుకు అంగీకరించక పోవడంతో మాజీ సీఎం కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగి యుగ తులసి పార్టీ నేతలతో మాట్లాడి పోటీకి దూరంగా ఉండేలా ఒప్పించారు.

ఇక తాజా ఎన్నికల్లో టీఆర్ఎస్-డెమొక్రటిక్ రూపంలో బీఆర్ఎస్ కు సవాల్ ఎదురవుతోంది. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో టీఆర్ఎస్ డి, పార్టీ తరఫున ఓ అభ్యర్థి పోటీకి రంగం సిద్ధం చేస్తున్నాడు. బీఆర్ఎస్ పార్టీ తన పేరు మార్చుకోక ముందే జనబాహుళ్యంలో టీఆర్ఎస్ గానే ప్రసిద్ధి చెందింది. అయితే టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చిన తర్వాత ఆ పేరు ఎవరూ వాడుకోకుండా చూడాలని ఈసీని గతంలో కోరింది. కానీ, అది సాధ్యం కాకపోవడంతో ఇప్పుడు తిప్పలు పడుతోందని అంటున్నారు. తెలంగాణ రక్షణ సమితి టీఆర్ఎస్, పేరుతో జూబ్లీహిల్స్ పోరుకు సై అంటున్న అభ్యర్థి.

.గులాబీ

రంగు బ్యానర్లతో హడావుడి చేస్తున్నాడు. దీంతో ఓటర్లు గందరోగళానికి గురయ్యే ప్రమాదం ఉందని గులాబీ పార్టీ నేతలు భయపడుతున్నారు.

అధికార కాంగ్రెస్ పార్టీయే కుట్రతో ఇలాంటి ఎత్తులు వేస్తోందని ఆరోపిస్తున్నారు. జూబ్లీహిల్స్ నుంచి కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్ ను అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఆయన స్థానికుడు కావడం, ఆయన తండ్రి చిన శ్రీశైలం యాదవ్ నేపథ్యంతో ఉప ఎన్నిక రసవత్తరంగా మారింది. సిటింగు స్థానం నిలుపుకోవడం బీఆర్ఎస్ పార్టీకి జీవన్మరణ సమస్యగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో టీఆర్ఎస్-డీ రూపంలో ఎదురవుతున్న కొత్త సవాళ్లను ఎలా అధిగమించాలో అర్థం చేసుకోలేక ఆ పార్టీ నేతలు జుట్టు పీక్కుంటున్నట్లు చెబుతున్నారు.



# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

అంతర్జాతీయ బాలికా దినోత్సవం కొత్తపల్లి మండలంలోని ముసలిమడుగు, శివపురం గ్రామాల్లో ని హైస్కూల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ మాట్లాడుతూ బాలల హక్కులు పర్యవేక్షణ, లింగ సమానత్వం, సైబర్ నేరాలు క్యూబర్ భద్రత, నాయకత్వ లక్షణాలు వ్యక్తిగత పరిశుభ్రత, పైన అవగాహన కల్పిస్తూ బాలికలకు ఎస్ఏ కాంపిటీషన్ ఎగ్జామ్ నిర్వహించడం అయినది., ప్రథమ ద్వితీయ బహుమతులను బహుకరించడమైనది. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ టీచర్లు మరియు హెడ్మాస్టర్లు , ఆశా వర్కర్లు, %ఎంఎ% లు అంగన్వాడీ టీచర్లు హరిత, లక్ష్మీదేవి, నాగమణి, సునీత, రమాదేవి, అంకమ్మ, శిరీష పాల్గొన్నారు.

### వాడాలలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్న శిలారెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి, నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖర్ రెడ్డి.

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



పాములపాడు మండలంలోని, వాడాల గ్రామంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్న శిలా రెడ్డి అనారోగ్యంతో మరణించడంతో ఆయన పార్థివ దేహానికి నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్-కురువ.రమేష్, టిడిపి మండల సీనియర్ నాయకుడు కురువ.ఎల్లయ్య, తదితర నాయకులు పూలమాలలు వేసి, నివాళు లర్పించడం జరిగింది. అనంతరం వారు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వాడాల గ్రామానికి చెందిన చిన్న శిలా రెడ్డి తెలుగుదేశం పార్టీలో మొదటి నుండి ఇప్పటిదాకా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాక



**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

ఈరోజు భారతీయ జనతా పార్టీ నాయకులు 16 తేదీ న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నన్నూరు లోని సభా ప్రాంగణాన్ని. పరిశీలించిన. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు లు కలసి సభా ప్రాంగణాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ విలేకరులతో మాట్లాడుతూ నెల 16వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలుకు వస్తున్న సందర్భంగా జీఎస్టీ సభా ప్రాంగణాన్ని పరిశీలించడం జరిగిందని ఏర్పాట్లు ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తున్నామని. తెలిపారు అనంతరం మంత్రివర్యులు సత్యకుమార్ మాట్లాడుతూ చేస్తున్నట్లు సభ ప్రాంగణంలో ఏది కొరత లేకుండా ప్రతి ఒక్కటే అందుబాటులో ఉండేటట్లు అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అయ్యవారిపల్లె జెడ్ పి పాఠశాలలో విద్యార్థులకు" కంటి పరీక్షలు "

**ఆప్తమాలజీ ఆఫీసర్ చంద్ర మౌళి.**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అయ్యవారిపల్లె సచివాలయం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు కంటి పరీక్షలు ఆప్తమాలజీ ఆఫీసర్ గజ్జల చంద్రమౌళి నిర్వహించారు. మొత్తం విద్యార్థుల సంఖ్య 120 మందిని పరీక్షించగా" ఇద్దరికి విటమిన్ ఎ"లోపం ఉన్నట్లు మరియు దృష్టి లోపం ఉన్న విద్యార్థులు ఐదు మంది ఉన్నట్లు చంద్ర మౌళి తెలియజేశారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు జిల్లాఅంధత్వ నివారణ సంఘం వారి ద్వారా విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని అధికారి చంద్ర మౌళి తెలియజేశారు.

ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య,సూపర్ వైజర్ టి.ప్రసాద్, పాఠశాల హెడ్ మాస్టర్ గోపీనాథ్ మరియు ఫిజికల్ డైరెక్టర్ వివి శివారెడ్డి,ఉపాధ్యాయులు, ఎ ఎన్ యం సింధు, ఆశా కార్యకర్తలు కుమారి, పార్వతీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట స్వామి, తుమ్మల నాగేశ్వర రావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఏఐసీసీ జూబ్లీహిల్స్ ఇంచార్జి విశ్వనాథన్, అభ్యర్థి నవీన్ యాదవ్. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.

ప్రతి బూత్ లో ఉన్న ఓటర్లను కలిసి చెప్పండి. 10 ఏళ్ళల్లో ఎవరు రేషన్ కార్డు ఇవ్వలేదు సన్న బియ్యం ఇచ్చారా ప్రజలకు చెప్పండి. 10 ఏళ్లు అధికారంలో ఉన్న కెసిఆర్ ఎవరికీ డబల్ బెడ్ రూమ్ ఇచ్చారో అడగండి ఎంత మందికి రేషన్ కార్డులు ఇచ్చారో ప్రశ్నించండి,అయన పాలనలో అందరిమీద కేసులు పెట్టి వేదించారుమీ కుటుంబంపై కవిత చేసిన కామెంట్స్ కు సమాదానం చెప్పాలి. సునీత అంటే నాకు సానుభూతి ఉంది..కానీ అందరి ముందు మైక్ పట్టుకొని ఏడుస్తే విడ్డురంగా ఉందిజిల్లా ఇంచార్జ్ మంత్రిగా జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ను గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ గెలుస్తున్నాడు. మీరంతా సపోర్ట్ గా ఉండాలి మీరు ఎక్కడ పోయిన కాంగ్రెస్ గెలుస్తుందని చెప్పాలి. ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి ముందుకు తీసుకుపోతున్నాం. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి విసృతంగా తీసుకోవాలి ప్రతి ఇంటింటికీ వెళ్లాలి నవీన్ యాదవ్ గెలుపుకు కృషి చేయాలి.

# శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం



**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మే ంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి మంగళ వారం,శుక్రవారం, ఆదివారం రోజున శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి గుడి చుట్టూ ఊరేగింపుగా రథోత్సవంను దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి అన్నారు. మంగళవారం ఉభయ దాతలైనా బి.మఠం మండలం తొట్లపల్లి వాస్తవ్యులు అంకాలరెడ్డి వెంకట సుబ్బారెడ్డి వారి ధర్మపత్ని వెంకటలక్షుమ్మ మరియు భక్తుల మధ్య,రథోత్సవంను నిర్వహించాము,దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకే మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి అమ్మవారి రథోత్సమును నిర్వహిస్తూన్నమని ఈ అవకాశాన్ని భక్తులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమం లో కేశవ పూజారి, పూజారి మిథున్,సిబ్బంది గురు ప్రసాద్, చిన్న సుబ్బారాయుడు,భక్తులు తది తరులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.



# రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి....

ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్య డిమాండ్..దేవనకొండలో రజకుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు..

**ఉదయం న్యూస్ :దేవనకొండ అక్టోబర్ 14**

2024 ఎన్నికల మేనిఫెస్టోలో రజకులను ఎస్సీ జాబితాలోకి చేరుస్తామని చంద్రబాబు నాయుడు గారు మాట ఇచ్చారని,ఆ మాటను నిలబెట్టుకోవాలని చేతి వృత్తిదారుల సమాఖ్య, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శులు ఎం. కారన్న సి.రాజశేఖర్ లు డిమాండ్ చేశారు. మంగళవారం దేవనకొండలో రజక సంఘం నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెద్దయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి కారన్న, రజక వృత్తి దారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి రాజశేఖర్ లు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీలగా ఉన్నాం, కానీ ఈ రాష్ట్రంలో ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పటివరకు కూడా ఎక్కడ కూడా రజకుల గురించి మాట్లాడకపోవడం చాలా సిగ్గుచేటన్నారు. ఆంధ్రప్రదేశ్లో బీసీ – ఏ లో రజకులు ఉన్నారు. ఇక్కడ రజకులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని విధాలగా రజకులు వెనకబడి ఉన్నారని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ జాబితాలో చేర్చాలని కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు ఈ నెల 16వ తేదీన మన రాష్ట్రంలోని కర్నూలు జిల్లాకు వస్తున్నారు కాబట్టి ఎన్నికల ముందు రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఇచ్చిన హామీని చంద్రబాబు నాయుడు గారు, నరేంద్ర మోడీ గారు నిలబెట్టుకోవాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా నాయకులు బజారి,శ్రీనివాస్, రమేష్ ,వీరేశ్ సిపిఐ మండల కార్యదర్శి నరసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారు క్రీడా మైదానంలో బంకులు తొలగించరా..?

**నాడు తొలిగిస్తాం అన్నారు..**

**నేడు మౌనంగా ఉన్నారు..!**

**అవినీతి అధికారికే పగ్గాలు.!**

**పి.డి.ఎస్.యు డిమాండ్**



ఎమ్మిగనూరు ఉదయం నుంచి ప్రతినిధి ఎమ్మిగనూరు పట్టణంలో గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీ మైదానంలో అక్రమంగా ఏర్పాటు చేసిన బంకులను తొలగించి, అవినీతికి పాల్పడిన మునిసిపల్ అధికారుల చిట్టా బయట పెట్టిస్తాని సవాల్ చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా ఇప్పుడు ఎందుకు తొలగించలేకపోతున్నారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేంద్ర బాబు ప్రశ్నించారు.మంగళవారం స్థానిక పట్టణంలో న్యూడెమోక్రసీ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బి మహేంద్ర బాబు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో వివర్స్ కాలనీ నందు ఆట స్థలాన్ని కబ్జా చేసి.. ఆట మైదానంలో అక్రమంగా షెడ్లను నిర్మించి వాటిని కూరగాయల వ్యాపారానికి లీజుకు ఇవ్వడం జరిగింది. చేనేత పితామహుడు పద్మశ్రీ మాచాని సోమప్ప 1947 సంవత్సరంలో ఎమ్మిగనూరు పట్టణంలోని రాబోవు తరాల వారికి ఉపయోగ పడాలనే ఉద్దేశంతో క్రీడా మైదానం కోసం స్థలం కేటాయించి లే అవుట్లో రిజర్వు ఫార్ ప్లే గ్రౌండ్ అని స్పష్టంగా తెలియచేశారని పేర్కొన్నారు. ప్రతి దినం అదే స్థలంలో యువకులు, వృద్ధులు ఆటలు ఆడుతూ, వ్యాయమం చేస్తూ నిత్యం బిజీగా ఉంటారని తెలిపారు. ఏటా జరిగే శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సంధర్భంగా ఈ వైడబ్ల్యూసిఎస్ స్థలంలో కర్నూలు జిల్లాతో పాటు వివిధ రాష్ట్రాల ప్రజలు సైతం గర్వించే విధంగా క్రికెట్, ఒంగోలు ఎద్దుల బండ లాగు బలప్రదర్శన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడా మైదానం సోసైటి ఆస్తుల్లో భాగం కాదని అలాంటప్పుడు వైడబ్ల్యూసిఎస్ సభ్యులు ఇందులో కాంప్లెక్స్, షెడ్లను ఏలా నిర్మిస్తారని ప్రశ్నించారు. మునిసిపల్ అధికారులు గత వైసీపీ ప్రభుత్వ హయం నుంచి అక్రమంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్లను తోలగిస్తామని మునిసిపల్ అధికారులు, ఎమ్మెల్యే బివి. జయనాగేశ్వర రెడ్డి కాలయాపన చేస్తున్నారే తప్ప వాటిపై చర్యలు తీసుకోవడం లేదు. మరి రేకుల షెడ్లును తోలగించేది ఎన్నడో ఎమ్మెల్యే బివి. జయనాగేశ్వర రెడ్డే తెలియచేయాల్సి ఉంది. ఈ బంకులకు సొసైటి ప్రాపర్టీ టాక్స్ కూడా వేయించుకున్నట్లు సమాచారం. ఈ విషయం తెలిసినా కూడా ఇలాంటి సమయంలో కూడా ఎమ్మెల్యే బివి. జయనాగేశ్వర రెడ్డి ఎందుకు బంకులు తొలగించలేకపోతున్నారని ప్రశ్నిస్తున్నాం. ఇలాగే వదిలేస్తే రాబోయే రోజుల్లో ఎమ్మిగనూరు పట్ట ణంలో క్రీడాకారులకు ఆటలాడేందుకు స్థలం లేకుండా స్థలం కబ్జాకు గురయ్యే పరిస్థితి ఉందన్నారు. ఎమ్మిగనూరు పట్టణ ప్రాంత ప్రజలు తరుపున, బంకులను తొలగించాలని హెచ్చరించారు.లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పి.డి.ఎస్.యు నాయకులు శివ,గోవర్ధన్, అజయ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని పట్టణంలో భాష్యం-2 పాఠశాలలో చెట్లు నాటే కార్యక్రమం

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**



ఆదోని రాయలసీమ జోన్ –5 మాసాని కవిత ZEO. ఆధ్వర్యంలోభాష్యం –2 పాఠశాలలో ZEO మేడం అయినటువంటి కవిత మేడం గారు ప్రిన్సిపాల్ రవి ప్రకాష్ గారి ఆధ్వర్యంలో ఘనంగా చెట్లను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జె డి ఓ మేడం మాట్లాడుతూ సమస్త జీవకోటికి ప్రాణదారమైనటువంటి చెట్లను గురించి ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. తదనంతరం పాఠశాల ప్రిన్సిపల్ రవి ప్రకాష్ గారు మాట్లాడుతూ నీటికి ఆధారమైన కొండలు, నదులు, సముద్రాలు,సరస్సులు, చెరువులు,మొదలైన అన్నిటిని ఈ చెట్లు రక్షిస్తాయి, అలాగే మనిషి చేసే కాలుష్యం అంతటినీ తమ హృదయంలో దాచుకొని స్వచ్ఛమైన గాలిని మనకు ఇస్తాయని, అలాంటి చెట్లను రక్షించే బాధ్యత మనందరి మీద ఉందని, తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అంజి మరియు హెచ్ఎం మహేశ్వరి ఉపాధ్యాయులు అందరూ పాల్గొనడం జరిగింది.

# విద్యుత్తు కార్మికులను సంస్థలో విలీనం ...

## రెగ్యులరైజేషన్ కోసం అక్టోబర్ 15 న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

### ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రా గుల్ కమిటీ పిలుపు....

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కార్మిక వర్గ శ్రేయస్సు కోసం, సంస్థ పరిరక్షణకై కార్మిక, ఉద్యోగుల సమస్యల పరిష్కారం అయ్యేవరకు పోరాడుదాం.కడప జిల్లా ట్రగుల్ కమిటీ కన్వీనర్ కే శ్రీనివాసులు, జిల్లా నాయకులు ప్రసాద్ లు మాట్లాడతూ.....కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేసేవరకు , వన్ ఇండస్ట్రీ వన్ సర్వీస్ రెగ్యులేషన్స్ ఇంప్లిమెంట్ చేసి గ్రేడ్.2 కార్మికులకు న్యాయం చేసేవరకు ,పాత పెన్షన్ పద్ధతిని పునరుద్ధరించే వరకు పోరాటాలు కొనసాగించాలని, కారుణ్య నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నివారించాలని, నగదురహిత అపరిమిత మెడికల్ పాలసీని వర్తింపజేయాలని, కాంట్రాక్టు కార్మికులకు కోటి రూపాయలు ఇన్సూరెన్స్ చేయాలని,నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల విద్యుత్ సంస్థకు 192 కోట్ల భారం తగ్గుతుందని, తద్వారా వేతనాలలో వ్యత్యాసాన్ని నివారించవచ్చని, అరియర్స్ చెల్లించవచ్చని, పీసిరేట్ వర్కర్లైన, ఎస్ పి ఎం స్టోర్స్ హమాలీలకు, మీటర్ రీడర్ లకు, పిసిఎలకు, ఎటిఎం, లాంటి అనేకమందికి ఉద్యోగ భద్రత కనీస వేతనం చెల్లించవచ్చని , అర్హత కలిగిన ఉద్యోగులకు, జేఈ, జేఏ, కన్వర్షన్ ఇవ్వాలని ఒకవైపు ధరలు పెరుగుతున్న పెండింగ్ 4డిఏ లు విడుదల చేయకపోవడం అన్యాయమని, విద్యుత్ యాజమాన్యం, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు శాంతియుత వాతావరణంలో పరిష్కరించాలని లేని ఎడల సమ్మెకు సైతం సిద్ధంగా ఉన్నామని , దానికి పూర్తిగా యాజమాన్యమే బాధ్యత వహించాలని తెలిపారు, కార్మిక వర్గ శ్రేయస్సు, సమస్యల పరిష్కారమయ్యే వరకు, ప్రైవేటీకరణ విధానాలనుండి సంస్థను రక్షించుకోవాలని , విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే బిల్లుకు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్రలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మిక ఉద్యోగులకు అందరికీ సంఘీభావం తెలిపారు. కడప జిల్లాలోని మేధావులు ప్రజలు రైతులు వివిధ ప్రజాసంఘాలు అందరూ ఈ సమ్మెకు మద్దతు తెలిపి విద్యుత్ ఉద్యోగుల కార్మికులకు అండగా నిలబడాలని ,సమ్మె జయప్రదం వారు కోరారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆదినారాయణ, కార్మికులు తిరుపాల్ , శంకర్ రెడ్డి, సుధాకర్ , పోల్ రెడ్డి, జాన్సన్, జి తిరుపాల్ , ueeu డిస్కం నాయకులు నాగరాజ్, డివిజన్ నాయకులు సుబ్బారావు, గోపాల్ , శ్రీనివాసులు,పవర్ జేఏసీ నాయకులు జయరామిరెడ్డి, మల్లికార్జున, రమేష్ , సుధా మోహన్, పివి రమణ, పాల్గొన్నారు....

## వార్షిక తనిఖీలలో " భాగంగా వనపర్తి పట్టణ పోలీస్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ. రావుల గిరిధర్ ఐపీఎస్.,




**ఉదయం న్యూస్ వనపర్తి.**

ఫిర్యాదుదారులకు, బాధితులకు పోలీసులు న్యాయం చేస్తారనే నమ్మకం, భరోసా కల్పించాలి: పోలీస్టేషన్ పరిసర ప్రాంతాలను, రిసెప్షన్, రికార్డ్, రూమ్స్ ను పరిశీలించారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి.రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలి.లి నూతన సాంకేతిక వ్యవస్థ పై అవగాహన కలిగి ఉండాలి.పోలీస్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల బాధితులకు పోలీసు అండగా ఉన్నారనే నమ్మకం, భరోసా కల్పిపిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్., అన్నారు.వనపర్తి పట్టణం అక్టోబర్–14: మంగళవారం రోజు వనపర్తి జిల్లా పరిధిలోని వనపర్తి పట్టణ పోలీస్టేషన్ " వార్షిక తనిఖీలలో " భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీస్టేషన్ చేరుకున్న ఎస్పీ గారికి పోలీసు అధికారులు పూల మొక్కలందజేసి స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పోలీస్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్ , మెన్ బ్యారేక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను వనపర్తి పట్టణ ఎస్సై,హరిప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో వార్డుకు పోలీసు అధికారిని కేటాయించి విపిఓ విధానాన్ని పక్కాగా అమలు చేస్తూ. గ్రామాలకు సంబంధించిన విపిఓలు రోజు గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని గ్రామాలలో ప్రజలతో స్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగించాలి ముఖ్యంగా ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా గస్తీ నిర్వహించాలన్నారు. పోలీస్టేషన్లో ఉన్న బ్లూ కోర్ట్, స్టేషన్ రైటర్స్, సెక్షన్ ఇంచార్జ్, పెట్రో కార్, రిసెప్షన్ లాంటి వర్టికల్స్ కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. వనపర్తి పట్టణ పోలీస్టేషన్ పరిధిలో గంజాయి, మట్కా, పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి అన్నారు.

రాత్రి సమయాలలో మరింత పటిష్టంగా గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరాల అదుపునకు కృషి చేయాలన్నారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు. ముఖ్యంగా కేసుల దర్యాప్తునందు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరైన సమయంలో దర్యాప్తు చేసి కోర్టుల నందు చార్జిషీటు దాఖలు చేసినప్పుడు బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీసు సిబ్బంది మాట్లాడుతూ పోలీసుశాఖ అందించిన కిట్ ఆర్టికల్స్ ను పరిశీలించి వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే సిబంది నిర్వహిస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయ అని తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలనని స్టేషన్ పరిధిలోని వార్డులలో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయి అడిగి తెలుసుకొని వార్డు పోలీస్ అధికారులు వార్డులను పూర్తిగా సమాచారం సేకరించి నేరాలు నిర్మూలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ, వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి , వనపర్తి పట్టణ 2వ ఎస్సై, శశిధర్,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటన ఆంధ్రప్రదేశ్కు ఏం ప్రయోజనం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




గో బ్యాక్ నరేంద్ర మోడీ రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ మంజూరు చేయలేని రాయలసీమ సస్యశ్యామలం అవ్వకుండా అడ్డుకుంటున్న నిరుద్యోగాన్ని అరికట్టలేని సిద్దేశ్వరం అలుగునిర్మాణం పూర్తి చేయని శ్రీశైలం కు అంతర్రాష్ట్ర రైల్వే ప్రాజెక్టు ఇవ్వలేని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్న రైతులకు సరిపడా యూ రియా ఇవ్వలేని రైతులకు మద్దతు ధర ఇవ్వలేని దళితులు మైనార్టీల పైన దాడులను అరికట్టలేని మతోన్మాదాన్ని అరికట్టలేని కల్తీ మద్యాన్ని అరికట్టలేని నరేంద్ర మోడీ గో బ్యాక్ సిపిఐ డిమాండ్ సిరివెళ్ల మండల కేంద్రంలో సిపిఐ రాష్ట్ర సమితిపిలుపులో భాగంగా సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పార్టీ కార్యదర్శి భాస్కర్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు ఏం మేలు చేశావని నాలుగోసారి వస్తున్నావు నరేంద్ర మోడీ అని ప్రశ్నిస్తూ 2017 సంవత్సరంలో మీ బీజేపీ ప్రభుత్వమే జీఎస్టీని తీసుకువచ్చింది అప్పట్లో వామపక్ష పార్టీలు అన్నీ వ్యతిరేకించాయి జీఎస్టీ విధించిన దేశాలు కూడా అభివృద్ధి చెందలేదని వామపక్ష పార్టీలు గొంతెత్తి చెప్పిన మీ తలకెక్కలేదు గాయం చేసిన వాడే వెన్న పూసినట్లుగా 55 లక్షల కోట్లు ప్రజాధనం దండుకొని, ఇప్పుడు జీఎస్టీ తగ్గించి 48 వేల కోట్ల భారాన్ని ప్రజలకు తగ్గించామని పండగ చేసుకోమని చెప్తున్నారు ప్రజల సొమ్ము దొంగిలించి ఇప్పుడే తిరిగి ఇస్తున్నట్లు సంబరాలు చేసుకుంటూ పర్యటనలు చేస్తున్నారు మళ్లీ ఇప్పుడు పర్యటనల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు కడప ఉక్కు ఫ్యాక్టరీ వెనుకబడిన ప్రాంతాల ప్యాకేజీ ఏర్పాటు చేయాలని రాయలసీమ డిక్లరేషన్

పేరుతో బిజెపి ప్రకటించిన హామీలన్నీ అమలు చేయాలని సోలార్ పేరుతో కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి రైతుల భూముల్ని సోలార్ పేరుతో రైతుల భూముల్ని కార్పొరేట్పురం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో రుద్రవరం మండల కార్యదర్శి బాల నరసింహులు ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు పాములు మరియు మౌలాలి దాసరయ్య పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## మహాదేవపురంలో వాడవాడలా ఎల్ఈడి వెలుగులు. : సర్పంచ్ పెద్ది రమణయ్య

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సిరివెళ్ల మండల పరిధిలోని నల్లమల అటవీ సమీప గ్రామం అయినటువంటి మహదేవాపురం లో వాడవాడల ఎల్ఈడి విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నట్లు గ్రామ ప్రజలు పేర్కొన్నారు.మంగళవారం గ్రామపంచాయతీ సర్పంచ్ పెద్ది రమణయ్య ఆధ్వర్యంలో పలు విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేసి మరమ్మత్తులకు గురైనటువంటి విద్యుత్ బల్బుల స్థానంలో నూతన ఎల్ఈడి బల్బులు అమర్చినట్లు తెలిపారు.మహదేవపురం గ్రామంలోని పలు కాలనీలలో సర్పంచ్ పెద్ది రమణయ్య సందర్శించి గ్రామంలోని మౌలిక వసతులతో పాటు వర్షాకాలంలో వీధిలైట్లు వెలుగుతున్నాయా లేదా అని పబ్లిక్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు మరమ్మతులకు గురైనటువంటి వాటి స్థానంలో తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలియజేశారు.ప్రస్తుత వర్షాకాలంలో విశసర్పాల సంచారం అధికంగా ఉంటుందన్న ప్రజల అభిప్రాయం మేరకు ఏ కాలనీలో గాని గ్రామంలోని చివరి గడప వరకు గానీ గాఢాంధకారం ఉండకూడదని భావించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టామని సర్పంచ్ పెద్ది రమణయ్య అన్నారు.

# ప్రైవేటుకు ఎయిర్‌పోర్టులు?..

**వచ్చే ఏడాది మార్చినాటికి అమ్మేయనున్న కేంద్రం!**



విమానాశ్రయాల ప్రైవేటీకరణను మోదీ సర్కారు మళ్లీ మొదలుపెట్టింది. ప్రభుత్వ ఆస్తుల నగదీకరణ నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని పొందాలన్న లక్ష్యం పెట్టుకున్న కేంద్రం.. ఏకంగా వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలోని 13 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది.

విమానాశ్రయాల ప్రైవేటీకరణను మోదీ సర్కారు మళ్లీ మొదలుపెట్టింది. ప్రభుత్వ ఆస్తుల నగదీకరణ నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని పొందాలన్న లక్ష్యం పెట్టుకున్న కేంద్రం.. ఏకంగా వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలోని 13 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది. ఇప్పటికే పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఈ అంశాన్ని ఇంటర్–మినిస్టీరియల్ కన్సల్టేషన్‌లో ప్రస్తావనకు తీసుకొచ్చినట్టు కూడా చెప్తున్నారు.

జాతీయ నగదీకరణ ప్రణాళిక కింద 2022 నుంచి 2025 వరకు మొత్తం దేశవ్యాప్తంగా 25 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని కేంద్రం నిర్ణయించుకున్నది. వీటిలో భువనేశ్వర్, వారణాసి, అమృత్‌సర్, తిరుచ్చి, ఇండోర్, రాయ్‌పూర్, కాలికట్, కోయంబత్తూర్, నాగ్‌పూర్, పాట్నా, మధురై, సూరత్, జోధ్‌పూర్, రాంచీ, చెన్నై, విజయవాడ, రాజమండ్రి, వడోదర, భోపాల్, తిరుపతి, హుబ్లీ, ఇంఫాల్, అగర్తల, డెహ్రాడూన్, ఉదయ్‌పూర్ ఉన్నాయి. ఈ క్రమంలోనే ముందుగా ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బోర్డు (ఏఏఐ) 13 ఎయిర్‌పోర్టులను గుర్తించింది. దీంతో వీటి ప్రైవేటీకరణకు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కేబినెట్ అనుమతికి సిద్ధమైంది. అయితే మధ్యప్రదేశ్ ప్రభుత్వం.. రాయ్‌పూర్, ఇండోర్ విమానాశ్రయాల ప్రైవేటీకరణకు అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో సదరు జాబితా 11 ఎయిర్‌పోర్టులకు తగ్గింది. ఈలోగా గత ఏడాది లోక్‌సభ ఎన్నికలు రావడంతో ప్రైవేటీకరణకు బ్రేక్ పడింది. కానీ మూడోసారీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమే కొలువుదీరడంతో ఇప్పుడిక మళ్లీ విమానాశ్రయాల ప్రైవేటీకరణపై సర్కారు పెద్దలు దృష్టి సారించారు.

> ప్రభుత్వ ఆస్తుల నగదీకరణ నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని పొందాలన్న లక్ష్యం పెట్టుకున్న కేంద్రం.. ఏకంగా వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలోని 13 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది.

ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణపై రాష్ట్రాల నుంచి గట్టిగానే విమర్శలు వస్తున్నాయి. లాభాల్లో ఉన్న విమానాశ్రయాలు ఈ దెబ్బతో నష్టాల్లోకి జారుకుంటాయని, ప్రైవేట్ రంగంలో కొన్ని బడా కార్పొరేట్ సంస్థల గుత్తాధిపత్యంలోకి దేశీయ విమానయాన పరిశ్రమ వెళ్లిపోతుందన్న వాదనలూ వినిపిస్తున్నాయి. ప్యాసింజర్లపై అనవసరపు చార్జీలు వచ్చిపడతాయని, పారదర్శకత లోపిస్తుందని అంటున్నారు. ముఖ్యంగా అదానీ గ్రూప్ కోసమే ఈ ప్రైవేటీకరణ తంతు అన్న ఆరోపణలూ వస్తున్నాయి. ఇక ఇప్పటికే వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025–26)గాను ఈ నెల 1న పార్లమెంట్‌లో ప్రకటించిన బడ్జెట్‌లో.. రాబోయే ఐదేండ్లలో ప్రభుత్వ ఆస్తులను అమ్మి రూ.10 లక్షల కోట్లను ఖజానాకు తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణ తిరిగి పట్టాలెక్కుతున్నది. ఇదిలావుంటే ప్రైవేటీకరణ ప్రక్రియలో భాగంగా తొలిసారి 6 పెద్ద ఎయిర్‌పోర్టులతో 7 చిన్న ఎయిర్‌పోర్టులను కలిపేయాలని భావిస్తున్నారు. వారణాసితో ఖుషీనగర్–గయా, అమృత్‌సర్‌తో కంగ్రా, భువనేశ్వర్‌తో తిరుపతి, రాయ్‌పూర్‌తో ఔరంగాబాద్, ఇండోర్‌తో జబల్‌పూర్, తిరుచిరాపల్లితో హుబ్లీ క్లబ్ చేయాలని చూస్తున్నారు.

# ఈ వృద్ధితో ఉద్యోగాలు పుట్టవ్



ఇటీవలికాలంలో బలహీనపడ్డ భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. ఇప్పటికే అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు ఆర్బీఐ, ఇంకోవైపు ఆయా రేటింగ్ ఏజెన్సీలు కూడా ఇదే అంచనాల్ని వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

ఇటీవలికాలంలో బలహీనపడ్డ భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. ఇప్పటికే అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు ఆర్బీఐ, ఇంకోవైపు ఆయా రేటింగ్ ఏజెన్సీలు కూడా ఇదే అంచనాల్ని వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈసారి జీడీపీ వృద్ధిరేటు అంచనాలను కూడా పెంచుతున్నాయి. అయితే ఈ అంచనాలు ఏమంత గొప్పగా లేవని రాజన్ పెదవి విరిచారు. ప్రస్తుతం చికాగో యూనివర్సిటీ బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రాజన్.. తాజాగా ఓ బ్లూంబర్గ్ టెలివిజన్ ప్రతినిధికి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగానే మాట్లాడుతూ.. దేశ జీడీపీ గాడినపడుతున్నదని ఆనందించాల్సిన అవసరం లేదని, ఇప్పుడున్న వృద్ధి అంచనాలు.. కొత్తగా జాబ్ మార్కెట్‌లోకి రాబోయే వాళ్లకు సరిపడా ఉద్యోగాలను సృష్టించలేవని తేల్చిచెప్పారు.

ఈ ఆర్థిక సంవత్సరం (2024–25) మూడో త్రైమాసికం (అక్టోబర్–డిసెంబర్)లో దేశ జీడీపీ వృద్ధిరేటు 6 శాతానికిపైగానే ఉంటుందన్న అంచనాలు విస్తృతంగా వస్తున్న సంగతి విదితమే. బ్లూంబర్గ్ సర్వేలో ఆర్థికవేత్తలు సైతం ఇదే చెప్పారు. జూలై–సెప్టెంబర్‌తో పోల్చితే (నాడు ఏడు త్రైమాసికాల కనిష్ఠ స్థాయిని తాకుతూ 5.4 శాతంగా నమోదైంది) ఇది ఎక్కువే. అయినప్పటికీ భారత్ ఇంకా మెరుగైన వృద్ధిరేటును సాధించవచ్చని రాజన్ అభిప్రాయపడ్డారు. ఇంకో 2 శాతం పెరిగి 8 శాతం స్థాయిని అందుకోవాలని, అప్పుడే ఏటా మార్కెట్‌లోకి వస్తున్న నిరుద్యోగ యువతకు తగ్గ ఉద్యోగావకాశాలను సృష్టించగలమని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన భారత్‌కు ఇప్పుడున్న స్థాయి వృద్ధి సరికాదన్నారు. కాగా, ఈ శుక్రవారం అక్టోబర్–డిసెంబర్‌కుగాను దేశ జీడీపీ గణాంకాలు అధికారికంగా విడుదల కానున్నాయి.

మందగించిన దేశ జీడీపీ వృద్ధిరేటును పరుగులు పెట్టించేందుకు దాదాపు ఐదేండ్ల తర్వాత ఆర్బీఐ ఇటీవలి ద్రవ్యసమీక్షలో కీలక వడ్డీరేటును పావు శాతం కోత పెట్టినది తెలిసిందే. ఈ నెలారంభంలో కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా రెపో రేటును 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తెచ్చారు. దీంతో ఆయా బ్యాంకులూ తమ రుణాలపై వడ్డీరేట్లను తగ్గిస్తున్నాయి. అయితే ఎకానమీని బలపర్చేందుకు ఈ నిర్ణయం ఒక్కటే చాలదని రాజన్ వ్యాఖ్యానించారు. యువతలో నైపుణ్యాభివృద్ధికి దోహదం చేసే చర్యలు కూడా తీసుకోవాల్సి ఉందన్నారు. ఉద్యోగావకాశాలు ఎంతగా పెరిగితే ఆర్థిక వ్యవస్థ కార్యకలాపాలు అంత గట్టిగా సాగుతున్నట్టవుతుందన్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తమ దేశంలోకి దిగుమతయ్యే వస్తు,సేవలపై అధిక సుంకాలను ప్రకటిస్తున్నది చూస్తూనే ఉన్నాం. ఈ కారణంగానే దేశీయ స్టాక్ మార్కెట్లు సైతం తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతున్నాయి. అయితే ఈ సుంకాలపై రాజన్ స్పందిస్తూ.. అమెరికాతో సత్సంబంధాలు లాభదాయకమని, ఆ దేశం నుంచి చమురు, రక్షణపరమైన కొనుగోళ్లను పెంచడం మంచిదని అభిప్రాయపడ్డారు. అలాగే చాలా వస్తూత్పత్తులపై భారత్ సుంకాలను తగ్గించే వీలుందన్నారు. నిజానికి దీనివల్ల దేశ వృద్ధిరేటు ప్రగతికి వచ్చే నష్టమేమీ లేదన్న ఆయన.. పైగా పరిశ్రమలో పోటీ వాతావరణం నెలకొంటుందని, అది మంచిదేనని వ్యాఖ్యానించారు. ఇక ఆర్బీఐ గవర్నర్‌గా 2013 నుంచి 2016 వరకు రాజన్ పనిచేశారు.



# ఎట్టకేలకు లాభాల్లోకి సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు లాభాల్లోకి మళ్లాయి. వరుసగా ఐదు రోజులుగా పతనమైన సూచీలకు ఫైనాన్షియల్, ఎఫ్ఎంసీజీ షేర్ల నుంచి లభించిన మద్దతుతో తిరిగి కోలుకున్నాయి. ఇంట్రాడేలో 300 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 147.71 పాయింట్ల లాభంతో 74,602 వద్ద నిలిచింది. దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు లాభాల్లోకి మళ్లాయి. వరుసగా ఐదు రోజులుగా పతనమైన సూచీలకు ఫైనాన్షియల్, ఎఫ్ఎంసీజీ షేర్ల నుంచి లభించిన మద్దతుతో తిరిగి కోలుకున్నాయి. ఇంట్రాడేలో 300 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 147.71 పాయింట్ల లాభంతో 74,602 వద్ద నిలిచింది. మరో సూచీ నిఫ్టీ మాత్రం వరుసగా ఆరోరోజూ నష్టపోయింది. 5.80 పాయింట్లు కోల్పోయి 22,547.55 వద్దకు జారుకున్నది. ఫార్మా, మెటల్, ఐటీ రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడంతో సూచీ తగ్గుముఖం పట్టింది. మార్కెట్లో మహీంద్రా అండ్ మహీంద్రా 2.61 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. జొమాటో, నెస్లె, బజాజ్ ఫిన్‌సర్వ్, మారు తి, టైటాన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, సన్ ఫార్మా, పవర్ గ్రిడ్, టీసీఎస్, టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టాటా మోటర్స్ షేర్లు నష్టపో యాయి. గత ఐదు సెషన్లలో సెన్సెక్స్ 1,542.45 పాయింట్లు లేదా 2 శాతం నష్టపోయిన విషయం తెలిసిందే.

# తులం ధర ఎంతకు చేరిందంటే..?

రూపాయి పతనం నేపథ్యంలో వరుసగా రెండోరోజూ బంగారం ధర పెరిగింది. పసిడి ధర రూ.250 పెరగడంతో తులం ధర రూ.89,350కి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రూ.250 పెరిగి పది గ్రాములకు రూ.88,950కి చేరుకుంది. ఇక వెండి ధరలు మాత్రం రూ.500 తగ్గి కిలోకు రూ.99,500 పలుకుతున్నది. రూపాయి పతనం నేపథ్యంలో వరుసగా రెండోరోజూ బంగారం ధర పెరిగింది. పసిడి ధర రూ.250 పెరగడంతో తులం ధర రూ.89,350కి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రూ.250 పెరిగి పది గ్రాములకు రూ.88,950కి చేరుకుంది. ఇక వెండి ధరలు మాత్రం రూ.500 తగ్గి కిలోకు రూ.99,500 పలుకుతున్నది. డాలర్ ఇండెక్స్ పెరుగుల కారణంగా వెండి ధర తగ్గిందని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ కమోడిటీస్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలాంత్రి పేర్కొన్నారు. ట్రంపు సుంకాల భయాలు, ఒత్తిడి కారణంగా ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు సైతం ఇబ్బందులుపడుతున్నాయి. అయితే, యూఎస్ ట్రెజరీ దిగుబడిలో తిరోగమనం వెండి ధరలు పెరుగుదల తక్కువగానే ఉండవచ్చని అంచనా. వాణిజ్య సుంకాలపై అనిశ్చితి మధ్య.. యూఎస్ డాలర్‌తో పోలిస్తే మంగళవారం రూపాయి 51 పైసలు తగ్గి రూ.87.23 వద్ద ముగిసింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (%వీజశ%)లో ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో ఏప్రిల్ డెలివరీకి సంబంధించిన బంగారం కాంట్రాక్ట్ ధర 10 గ్రాములకు రూ.275 పెరిగి రూ.86,459కి చేరుకుంది. అదే సమయంలో కామెక్స్ బంగారం 2,930 నుంచి 2,955 మధ్య ట్రేడయ్యింది. మరోవైపు మార్చి డెలివరీకి సంబంధించిన వెండి ఫ్యూచర్స్ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో కిలోకు రూ.241 పెరిగి రూ.95,330కి చేరుకుంది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ కమోడిటీ అనలిస్ట్ సౌమిల్ గాంధీ మాట్లాడుతూ.. మంగళవారం విడుదల కానున్న సీబీ కన్స్యూమర్ కాన్ఫిడెన్స్ ఇండెక్స్, రిచ్‌మండ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇండెక్స్‌తో సహా స్థూల డేటా.. బులియన్ ధరలకు దిశానిర్దేశం చేసే యూఎస్ ఫెడరల్ రిజర్వ్‌లోని కొంతమంది సభ్యుల ప్రసంగాల కోసం వ్యాపారులు ఎదురు చూస్తున్నారన్నారు. దేశంలోని వివిధ నగరాల్లోని ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో 22 క్యారెట్స్ గోల్డ్ రూ.80,750 ఉండగా.. 24 క్యారెట్స్ పసిడి ధర రూ.88,090 ధర పలుకుతున్నది. ముంబయిలో 22 క్యారెట్స్ బంగారం రూ.80,750 ఉండగా.. 24 క్యారెట్ల పుత్తడి రూ.88,090 ధర ఉన్నది.

# నరేంద్ర మోడీ సభను విజయవంతం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 16 వ తేదీ ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా, ఆళ్లగడ్డ తాలూకాకు కోఆర్డినేటర్ గా ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు, కో కో ఆర్డినేటర్ బుచి రాంప్రసాద్ ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, రెగ్యులర్ అబ్జర్వర్ పీవీ పవన్ కుమార్ రెడ్డి, ఈరోజు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి నివాసంలో, టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ గారు, యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారితో, ఆళ్లగడ్డ తాలూకా 6 మండలాల కన్వీనర్లతో సమావేశంలో పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని చర్చించడం జరిగింది..అనంతరం సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ గారు, యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు, ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు గారికి, మరియు బూచి రాంప్రసాద్ ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గారికి, ఆళ్లగడ్డ అబ్జర్వర్ పివి పవన్ కుమార్ రెడ్డి కి శాలువాతో సన్మానించడం జరిగింది...

# గతంలో గార్లదిన్నె నాడు నేడు పనుల్లో అవకతవకులు చేసినటువంటి ఏఈ లక్ష్మన్న పై విచారణ జరిపి సస్పెండ్ చేయాలి

## గార్లదిన్నె గ్రామస్తులు తల్లిదండ్రులు డిమాండ్

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్**



ప్రతినిధి ఎమ్మిగనూరు మండలం గతంలో పెసలదిన్నె పంచాయతీ పరిధిలో ఉన్న గార్లదిన్నె లో నాడు నేడు పనులు అవకతవకలు చేసినటువంటి %ూాజు% అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మన్న ను సస్పెండ్ చేయాలని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం గార్లదిన్నె గ్రామంలో గత రెండు సంవత్సరాల నుండి పర్మినెంట్ హెచ్ఎం లేకపోయేసరికి ఏఈ లక్ష్మన్న అణువుగా చేసుకుని పనుల్లో చేపిస్తున్నానంటూ అరకొర పనులు చేయించి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు అదేవిధంగా పాఠశాలలో దాతలు ఇచ్చినటువంటి ఫ్యాన్లు మిగతా మిగతా సామాగ్రిని మాయం చేశారని బాత్రూములకు వంటగదికి ఎలాంటి డోర్లు ఫిట్ చేయకుండా ఎలాంటి టైల్స్ అతికించకుండా తాను ఇష్టానుసారంగా వ్యవహరించి ఇష్టానుసారంగా బిల్లులు చేసుకొని స్వాహా చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇవే కాకుండా గతంలో గ్రామస్తులైన మేము అసిస్టెంట్ ఇంజనీరింగ్ లక్ష్మన్నను నిలదీయగా డబ్బులు అకౌంట్ లో ఉన్నాయి పాఠశాల పనులు పూర్తి చేస్తానని కల్లబొల్లి మాటలు చెప్పి ఉన్నిందంతా దోచుకొని కులమాల గ్రామానికి ట్రాన్స్ఫర్ కావడం జరిగింది దీనిపైన మేము ఆయనకి ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయకుండా ఆయన వ్యవహరించడం జరుగుతుందని ఇవే కాకుండా కొత్తగా వచ్చినటువంటి ఏఈ ను అడగగా ఆయన నాకు ఎలాంటి సంబంధం లేదని ఆయన చేతులు ఎత్తేయడం జరిగింది ఇకనైనా పై అధికారులు దీనిపైన స్పందించి గార్లదిన్నె నాడు నేడు పనుల పైన విచారణ జరిపి ప్రస్తుతం కులమాలలో పనిచేస్తున్న ఏఈ లక్ష్మన్న సస్పెండ్ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు లేనిపక్షంలో మా పాఠశాల కోసం ఉద్యమానికైనా వెనుకాడబోమని గ్రామస్తులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఏలీషు పౌలు తిమ్మ గురుడు చిన్న రాముడు సురేష్ ఆనంద్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు

# వసతి గృహాల్లో కనీస వసతులు తప్పనిసరి

## వందశాతం ఉత్తీర్ణతకు యాక్షన్ ప్లాన్ తయారు చేయండి

## పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశాలు

**నరసరావుపేట, ఉదయం న్యూస్, అక్టోబర్ 14 :**



పల్నాడు జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు, కేజీబీవీలు, గురుకులాల్లో భోజనం, తాగు నీరు, వసతులు, ప్రథమ చికిత్స, పారిశుధ్యం వంటి కనీస వసతుల కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంరంక్షణే ప్రప్రథమ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రభుత్వ హాస్టళ్లపై తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సంక్షేమ హాస్టళ్లు, కేజీబీవీలు, గురుకులాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. డయేరియా, వివిధ రకాల జ్వరాలు నమోదైతే ఎలా స్పందించాలో తెలుపుతూ మెటీరియల్ పంపిణీ చేయాలన్నారు. కాచి వడగట్టిన నీటిని మాత్రమే విద్యార్థులకు అందించాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు శుభ్రపరిచి ఆర్వో ప్లాంట్లకు మరమ్మతులు చేయించాలన్నారు. అన్ని వసతి గృహాల్లో మూడు రోజుల్లోగా తాగు నీటి పరీక్షలు నిర్వహించి నివేదిక సమర్పించాలన్నారు. బయటినుంచి ఆహార పదార్థాలను నిషేధించాలన్నారు. వసతి గృహాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించారు. వసతి గృహాల్లో పదవతరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. నిర్బంధ విద్యను అభ్యసించే హాస్టల్ విద్యార్థులు ఎట్టిపరిస్థితుల్లోనూ ఫెయిల్ అవ్వకూడదన్నారు. వంద శాతం పాస్ పర్సెంటేజీ సాధించేందుకు రిసోర్స్ గ్రూపు ఏర్పాటు చేసి అత్యున్నత ఫలితాలు సాధించిన ఉపాధ్యాయుల మార్గాలు అందరు ఉపాధ్యాయులు ఫాలో అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో చంద్రకళ, డీఎంహెచ్వో రవి, డీపీఓ నాగేశ్వర్ నాయక్, సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

**కోటి సంతకాల సేకరణ,**

**రచ్చబండ కార్యక్రమం**

**వినుకొండ వైసీపీ మాజీ ఎమ్మెల్యే**

**బొల్లా బ్రహ్మనాయుడు వెల్లడి**

**వినుకొండ, ఉదయం న్యూస్, అక్టోబర్ 14 :**




ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ మరియు రచ్చబండ కార్యక్రమాల నిర్వహణపై వినుకొండ మాజీ శాసనసభ్యులు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పి ఏ సి మెంబర్ బొల్లా బ్రహ్మనాయుడు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులకు దిశానిర్దేశం చేశారు.కోటి సంతకాల సేకరణ – కార్యాచరణప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వినుకొండ ప్రజల మద్దతు కూడగట్టడానికి ఈ సంతకాల సేకరణను విస్తృతంగా చేపట్టాలని వినుకొండ మాజీ శాసనసభ్యులు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పి. ఎ. సి. మెంబర్ బొల్లా బ్రహ్మనాయుడు నాయకులకు సూచించారు.వినుకొండ నియోజకవర్గంలో గ్రామ స్థాయిలో ప్రజల నుంచి పెద్ద సంఖ్యలో సంతకాలు సేకరించడం. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నాయకులకు సూచించారు. ప్రైవేటీకరణ పేద విద్యార్థులకు, సామాన్య ప్రజలకు వైద్య విద్యను, వైద్య సేవలను దూరం చేస్తుందని వివరించారు. గ్రామం లో నాయకులు సేకరించిన సంతకాలను వినుకొండ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి పంపించి, చివరికి గవర్నర్‌కు సమర్పించడానికి సిద్ధం చేయాలి అని అన్నారు.రచ్చబండ కార్యక్రమం నిర్వహణప్రతి గ్రామంలోని రచ్చబండ లేదా బహిరంగ ప్రదేశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి. సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించి, 1. నియోజకవర్గ 2. మండలం 3. గ్రామం 4. ఫోటోలు తీసి వైసీపీ కార్యాలయానికి సోషల్ మీడియా ద్వారా పంపించగలరు అని బ్రహ్మనాయుడు ప్రజలను కోరారు.

# పరమాత్ముని మార్గమే అన్ని సమస్యలకు పరిష్కారం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



పరమాత్ముని ఆజ్ఞలను ప్రవక్త పద్ధతులలో అవలంబించి మనిషి మనశ్శాంతి పొందగలుగుతాడని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు మౌలానా అబ్దుల్ వహీద్ నవమని పేర్కొన్నారు. ఈరోజు ఆళ్లగడ్డ పట్టణానికి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు మౌలానా అబ్దుల్ వహీద్ నౌమని వేంచేశారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష నంద్యాల రోడ్డులో గల మక్కా మసీదు నందు ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని పలువురు ప్రముఖ ముస్లిం సోదరులు ఆయనను కలిసి తమ సమస్యల పరిష్కారం కోరారు. మనిషి ఎప్పుడైతే ఆ పరమాత్ముని ఆజ్ఞలను ప్రవక్త గారి అడుగుజాడల్లో అమలు చేస్తారో అలాంటి చోట శాంతి సుఖాలు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు తాము తమ కుటుంబాలలో ఉన్నటువంటి బాధలు భయాలను ఆయన ముందర ప్రస్తావించారు. సమస్యలు ఎన్ని ఉన్నా పరిష్కారం ఒకటేనని అది ఆ పరమాత్ముని మార్గమేనని అందుకు అనుసరించాల్సిన జపాలను, పద్ధతులను వారికి వివరించారు. మనిషి అత్యాశకు పోయి స్వార్థంతో ఎదుటివారి కష్టాలను పట్టించుకోకుండా నేను ఒక్కడినే బాగుంటే చాలు అన్న ధోరణి విడవాలని అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అన్న ప్రవక్త గారి ప్రవచనాలను అనుసరించినప్పుడు సమస్యలు వాటికై అవే సమస్య పోతాయని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండి పరోపకారం ఇధం శరీరం అన్న సూక్తిని అనుసరించాలన్నారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రముఖ పుర ప్రముఖులు వలి, షేక్ హర్షద్, అబ్దుల్ ఖాదర్, బాబా షేక్ దస్తగిరి, అమీర్ భాష, గౌస్ పీర్, ఆటో గౌస్, మసీదుల్లా , నాయక్, సిమెంట్ పని మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని సభ విజయ వంతం చేయాలి. గౌర్ చరిత.



ఈ నెల 16 న కర్నూల్‌లో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ పర్యటనలో భాగంగా పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి, వెంకట రెడ్డి దంపతుల నివాసానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాసారావు గారు,మంత్రులు నిమ్మల రామానాయుడు గారు,పొంగూరు నారాయణ గారు,బీసీ జనార్ధన్ రెడ్డి గారు,గొట్టిపాటి రవికుమార్ గారు,యన్ యం డి ఫరూక్ గారు,పలువురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,కార్పొరేషన్ డైరెక్టర్లు,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ప్రధానమంత్రి గారి పర్యటన ఏర్పాట్లపై చర్చించుకోవడం జరిగింది.

# క్రీడా రంగంలో మరోసారి ప్రతిభ చాటిన పాములపాడు ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



పాములపాడు ఆదర్శ పాఠశాల విద్యార్థుల రాష్ట్రస్థాయి విజయం:- ప్రిన్సిపాల్ వి.నాగ రవీంద్ర
పాములపాడులోని, ఏపీ ఆదర్శ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభతో మరోసారి గర్వించదగిన విజయాన్ని సాధించారని ప్రిన్సిపాల్ వి.నాగ రవీంద్ర, ఫిజికల్ డైరెక్టర్ కె.సాయి కృష్ణ లు తెలిపారు.
ఈ సందర్భంగా ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.నాగ రవీంద్ర, ఫిజికల్ డైరెక్టర్ కే.సాయికృష్ణలు మాట్లాడుతూ ఇటీవల కర్నూలు పట్టణంలోని, అవుట్‌డోర్ స్టేడియంలో నిర్వహించిన అండర్%-%19 ఎస్.జి.ఎఫ్ సెలెక్షన్లలో పలు క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.సాఫ్ట్‌బాల్‌లో యం.జీవన్ కుమార్, క్రికెట్‌లో ఏ.జయంత్ ఆచారి బాల్ బ్యాడ్మింటన్‌లో కె.ప్రణయ్, యం.సందీప్, పి.ప్రసన్న లక్ష్మి, త్రోబాల్‌లో యం.ఈశ్వర్, ఏ.అశోక్, క్యారమ్స్‌లో కె.సంతోష్,
షటిల్‌లో కె.ప్రణయ్, యం.సందీప్, యస్.ఈశ్వర్ లు
తమ కృషి, నిబద్ధతతో ఆదర్శంగా నిలిచారన్నారు.
ఈ గర్వకారణమైన విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్–
వి.నాగరవీంద్ర, ఫిజికల్ డైరెక్టర్ కె.సాయి కృష్ణ లకు మరియు రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు.
విద్యార్థుల కృషి వెనుక ఉన్న ఆచార్యుల మార్గదర్శకత మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ విజయాలు ఆదర్శ పాఠశాల గర్వకారణమై, భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి విజయాలకు పునాది వేస్తాయని ఆయన అన్నారు.
"క్రీడ అంటే కేవలం గేమ్ కాదు, అది మన కృషి, క్రమశిక్షణ, సంకల్పానికి ప్రతీక" అని ప్రిన్సిపాల్ వి.నాగ రవీంద్ర అన్నారు.

## శ్రీశైలం... ప్రధాని పర్యటన సందర్భంగా శ్రీశైలం నందు భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ డిజిపి గారు....



**నంద్యాల జిల్లా**

అక్టోబర్ 16 న భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ప్రముఖ పుణ్యక్షేత్రం జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం నందు పర్యటించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ గారు భద్రత ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా డిజిపి గారు ప్రధాని పర్యటించే ప్రదేశాలలో హెలిపాడ్,రోడ్డు మార్గం, భ్రమరాంబ గెస్ట్ హౌస్, శివాజీ స్ఫూర్తి కేంద్రం ,గుడి పరిసర ప్రదేశాలు, సేఫ్ హౌస్ మొదలగు ప్రాంతాలలో పర్యటించి భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిజిపి గారితో పాటు కర్నూలు రేంజి డిఐజి శ్రీ కోయ ప్రవీణ్ IPS గారు,ఈగల్ టీం ఐజీ శ్రీ ఆకే. రవికృష్ణ IPS గారు, నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ %ఖూా% గారు, శ్రీ అదిరాజ్ సింగ్ రాణా IPS గారు, ASP ఎం.జావళి IPS గారు, ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ గారు పాల్గొన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయం నంద్యాల.

# మమతా బెనర్జీ బాధ్యతా రాహిత్యం

సమాజంలో రాక్షస ప్రవృత్తి పెరుగుతోంది. అత్యాచారాలు, హత్యలు, హత్యాకాండలు పెచ్చుమీరడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా వరుస ఘటనలు తీవ్రమైనవిగా పరిగణించాలి. ప్రభుత్వాలు ఈ తరహా నేరాలపై అధ్యయనం చేయాలి. కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలి. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఎపి, తెలంగాణ ఇలా అనేక రాష్ట్రాల్లో సభ్యసమాజం తలదించుకునేలా ఘటనలు జరుగుతున్నాయి. చివరకు చిన్నారి బాలలపైనా మూర్ఖులు లైంగికదాడులకు పాల్పడడం దారుణం. హైదరాబాద్‌లో, ఉమ్మడి వరంగల్ జిల్లాలో బాలలపై ఉపాధ్యాయులే లైంగిక దాడికి తెగించడం దుర్మార్గపు చర్య. ఇలాంటి వారిని బహిరంగం గానే ఉరితీయాలి. ఇకపోతే మళ్లీ అక్కడక్కడా పరువు హత్యలు సాగుతున్నాయి. కులాలు, మతాలు కలవక పోవడంతో ప్రేమ పెళ్లిళ్లకు అడ్డుపడుతున్నారు. ఇలా సమాజంలో భయం లేకపోవడం వల్ల, చట్టాల్లో లొసుగుల వల్ల ప్రజల్లో రాక్షసత్వం పెరిగిపోతోంది. అత్యాచారాలు సులవుగా చేసేస్తున్నారు. దొంగతనాలు, హత్యలకు కొదువే లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే బెంగాల్ సిఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యల్యు బాధ్యతా రహితంగా ఉన్నాయి. అత్యాచార ఘటనపై స్పందిస్తూ..అర్ధరాత్రి ఆ అమ్మాయి ఒంటరిగా ఎందుకు బయటకు వచ్చిందని పెడసరంగా ప్రశ్నించారు. ఒక సిఎంగా ఉన్న మమత మహిళ అయినా ఇలాంటి విషయాల్లో కనీస ఇంగితం లేకుండా మాట్లాడారు. కొన్నేళ్లుగా మహిళలపై నేరాల్లో బెంగాల్, కోల్‌కతా ముందువరసలో ఉంటున్నాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో వార్షిక నివేదికలు ఘోషిస్తున్నాయి. దుర్గాపూర్ అత్యాచార దుర్ఘటనను ఖండిస్తూ మహిళలు, విద్యార్థులు, డాక్టర్స్ సంఘాలు, ఆరోగ్య కార్యకర్తల నుంచి రెండు రోజులుగా ఆందోళనలు పెల్లుబకగా, బాధ్యత కలిగిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమత స్పందన బాధితు రాలిని, కుటుంబ సభ్యులను, యావత్ మహిళాలోకాన్ని కించపరిచింది. రాత్రిపూట క్యాంపస్ నుంచి బయటికి ఎందుకు వెళ్లింది, ఆ సమయంలో ఏం పని, అని సిఎం అసహనం చెందారు. ఏ సమయంలోనైనా బయటికి వెళ్లడం ప్రాథమిక హక్కు అయినప్పటికీ స్త్రీలు రాత్రుళ్లు రోడ్లపైకి రాకూడదని విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క మహిళ ఇంటి ముందు పోలీసులను కాపలాగా పెట్టలేమంటూ మహిళా భద్రతపై చేతులెత్తేశారు.పశ్చిమ బెంగాల్ దుర్గాపూర్‌లో ఐక్యూ ప్రైవేటు మెడికల్ కాలేజీ విద్యార్థినిపై కాలేజీ క్యాంపస్ పరిసరాల్లో జరిగిన సామూహిక అత్యాచారం బెంగాల్‌లో మహిళా భద్రతా వైఫల్యాన్ని మరొకసారి బట్టబయలు చేసింది. ఒరిస్సాకు చెందిన విద్యార్థిని వైద్య విద్యనభ్యసించేందుకు ఆ కాలేజీలో చేరగా ఈ ఘోరం చోటు చేసుకుంది. శుక్రవారం రాత్రి తన స్నేహితునితో కలిసి డిన్నర్‌కు క్యాంపస్ వెలుపలికి వెళ్లగా విద్యార్థినిని మృగాళ్లు అటకాయించి చేతిలోని ఫోన్‌ను లాక్కొని దగ్గరలోని దట్టమైన చెట్లలోకి బలవంతంగా లాక్కెళ్లి అఘాయిత్యానికి ఒడిగట్టారు. విషయం బయటికి చెబితే తీవ్రమైన పర్యవసానాలు ఉంటాయని దుండగులు బాధితురాలిని భయపెట్టారు. ఫోన్‌ను తిరిగి ఇచ్చేందుకు డబ్బులు డిమాండ్ చేశారు. ప్రస్తుతం బాధితురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. కాగా విద్యార్థినిని డిన్నర్‌కు బయటికి తీసుకెళ్లిన యువకుడు మధ్యలోనే పరారయ్యాడని అంటున్నారు. అందుకే అతనిపైనా అనుమానాలు కలుగుతున్నాయి. అత్యాచారంలో ఈ ఫ్రెండ్ పాత్ర తెలియాలంటే పోలీస్ దర్యాప్తు ముమ్మరంగా జరగాలి. బాధితురాలికి న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని దుర్గాపూర్, కోల్‌కతా, బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. జాతీయ మహిళా కమిషన్ బెంగాల్‌లో మహిళలకు సరైన భద్రత కల్పించాలని మమత ప్రభుత్వాన్ని ఆదేశించింది. నిరుడు ఆగస్టులో ఆర్‌జి కర్ ఆస్పత్రిలో రాత్రిపూట వైద్య విధుల్లో ఉన్న లేడీ ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఉదంతం సంచలనమైంది. ఆందోళనలతో బెంగాల్ రాష్ట్రం అట్టుడికింది. అయినా బెంగాల్లో మమతా బెనర్జీ పాలనతీరు మారలేదు. మహిళలకు రక్షణ కల్పించడం లేదు. అంటే మృగాళ్లకు భయం కలగడం లేదు. దీనికితోడు మమత చేసిన వ్యాఖ్యలు మృగాళ్లకు ఊతమిచ్చేలా ఉన్నాయి. ఏం మాట్లాడాలో కూడా తెలియని బాధ్యతారహిత నాయకులు ఉండడం సిగ్గుచేటు. ఆర్‌జికర్ ఆస్పత్రి వ్యవహారంలో అంతా మాయ జరిగింది. అసలు నిందితులను వదిలేసి ఓ అమాయకుడిని అందులో ఇరికించేశారు. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగానూ నిరసనలు మిన్నంటాయి. ఈ కేసులో సివిక్ పోలీస్ వలంటీర్ సంజరు రారుకి జీవిత ఖైదు పడింది. అసలు నిందితులను వదిలేశారని నేటికీ బాధితురాలి కుటుంబం పోరాడుతూనే ఉంది. ఆర్‌జి కర్ ఘోరాన్ని మరవకముందే దుర్గాపూర్ దారుణం సంభవించింది. ఈ ఏడాది జులైలో దక్షిణ కలకత్తా లా కాలేజీ విద్యార్థినిపై అత్యాచారం జరిగింది. రాష్ట్ర రాజధాని కోల్‌కతాలో కాలేజీ క్యాంపస్‌లలో విద్యార్థినులపై జరుగుతున్న వరుస అత్యాచారాలు విద్యా సంస్థలు, వాటి పరిసరాల్లో భద్రతా చర్యలపై డొల్ల తనాన్ని ప్రశ్నిస్తున్నాయి. పటిష్టమైన భద్రత, నిఘా, అప్రమత్తపు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. బిజెపిని విమర్శిస్తున్న మమతా బెనర్జీ తన ఏలుబడిలో బెంగాల్లో వరుస ఘటనలు జరుగుతున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. అత్యాచారం వంటి దారుణాలు జరిగినప్పుడు ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులు బాధ్యతగా ఉండాలి. బాధజతులకు న్యాయం జరుగుతుందన్న ఆత్మవిశ్వాసం వారిలో కలిగించాలి. నిందితులను కఠినంగా శిక్షించాలాలి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కానీకుండా హెచ్చరికలు చేయాలి. మహిళలలో భయం పోగొట్టి భరోసా నింపాలి. ఇటువంటి స్పందనను ఒక మహిళా ముఖ్యమంత్రి నుంచి మహిళలు, ప్రజలు ఆశిస్తారు. కానీ మమత అందుకు విరుద్ధంగా ప్రవర్తించడం తగనిపని.

## ప్రధాన మంత్రి పర్యటనకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు ...



**కర్నూలు జిల్లా...**

రాష్ట్ర విపత్తు నిర్వహణ మరియు హోం శాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనిత గారు.మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గుమ్మడి సంధ్య రాణి గారు.అక్టోబర్ 16 న కర్నూలు జిల్లాలో గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు పర్యటించనున్న నేపథ్యంలో నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భద్రతా చర్యల పై ఆరా తీసి ఉన్నతస్థాయి పోలీసు అధికారులతో మాట్లాడారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ మరియు హోం శాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనిత గారు, మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గుమ్మడి సంధ్య రాణి గారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ,.."గౌరవ ప్రధాన మంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు క్రమబద్ధంగా, సమన్వయంతో కొనసాగాలని" అధికారులను ఆదేశించారు.భద్రతా వ్యవస్థల పర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, కమ్యూనికేషన్ సౌకర్యాలు, ప్రజా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఐజి సత్యయేసుబాబు, డిఎస్పీ బావన ఉన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం, కర్నూలు.
గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో ప్రధాన మంత్రి వర్యుల ఏర్పాట్ల పై చర్చిస్తున్న రాష్ట్ర రెవెన్యూ %ఁ% రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్, విపత్తు మరియు హోం మంత్రి వర్యులు వంగలపూడి అనిత , మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గుమ్మడి సంధ్య రాణి, ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా జాయింట్ కలెక్టర్ నూరల్ ఖమర్.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,